# తానా పత్రిక


## Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 4 ❖ January 2022




# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-29 Issue-4
February 2022



*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA






TANA Sankranthi Virtual Celebrations
14

బాలవికాస్ చిన్నారులతో సంక్రాంతి సంబరాలు
16



బాలవికాస్ చిన్నారులకి బట్టల పంపిణీ
18





Distribution of 27 ASU Machines
20



Webinar on Covid-19/Omicron
28

TANA Differently Abled Wheelchair Circket Cup
24



నివాళి
లతా మంగేష్కర్
33





Donated Laptops to Students
21

## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
వెదురుమూడి పాఠశాలకు పుస్తకాల పంపిణీ ... 19
Winter Blankets Distribution ... 22
Space Chasers ... 30
కథ - వింత మరణం
అట్లూరి పిచ్చేశ్వరరావు ... 38

కవిత - తెల్లజుట్టు గురించేనా...
కె. శివారెడ్డి ... 44
వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
మంచుపల్లకీ-4 ... 46
కవిత - ప్రవాసి
విన్నకోట రవిశంకర్ ... 53
చప్పటి ఆరంభం
- శ్రీ అట్లూరి & జలపతి ... 54
అల్లు అర్జున్ - మరో పాన్ ఇండియా హీరో
- శ్రీ అట్లూరి & జలపతి ... 58



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, అందరికీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు!

భారతీయ సినిమా సంగీతవనంలో ఒక కోకిల నిష్క్రమించింది.

ఎన్నో తరాలని పాట రూపంలో లతలా పెనవేసుకున్న ఒక పంచమం మూగబోయింది. ఎన్ని పాటలు? ఒకటా, రెండా, లెక్కకందని గొప్ప పాటలు పాడిన లతా మంగేష్కర్ భౌతికంగా దూరమైనా పాట రూపంలో ప్రతీ భారతీయుడి గొంతులోనూ పలుకుతూనే ఉంటుంది.

పురుషాధిక్యత ఉన్న సినిమారంగంలో నిండా పదహారు కూడా నిండని వయసులో అడుగుపెట్టి ఆరు దశాబ్దాలు పైగా పాడడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఆమె పాటే ఆమె బలం. పాటే శ్వాసగా చివరవరకూ నిలిచింది. పూడ్చలేని ఆమె లోటు తీరనిది.

ఏణ్ణర్థం క్రితం బాలసుబ్రహ్మణ్యం, ఇప్పుడు లతా మంగేష్కర్! ఒక్కక్కరే దూరమవుతున్నారు. వారి జ్ఞాపకాలే గాయకులకి స్ఫూర్తి.

సినీ గాయకులూ, నటులనే కాదు; ఈ కోవిడ్ కాలంలో ఎంతోమంది తెలుగు రచయితలూ దూరమయ్యారు. దళిత ఉద్యమాన్ని తన రచనల్లో స్ఫురింపచేసిన ఎండ్లూరి సుధాకర్, తన బొమ్మలతో కొన్ని తరాలని అలరించిన బుజ్జాయి... వీరిని ఇటీవలే కోల్పోయాము. వారు లేకున్నా వారు సృజించిన రచనలు, కళలు మిగులుతాయి. వారి సృజనే ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

ఇంకా ఎన్నాళ్లు ఈ కరోనా కలకలం సాగుతుందో చెప్పలేకుండా వున్నాము.

కనీసం ఈ వేసవికాలం వచ్చేటప్పటికయినా తగ్గితే ఎంతో అదృష్టవంతులం అని చెప్పుకోవచ్చు. అంతవరకూ ఎవరి జాగ్రత్తలో వారుండాల్సిందే! నాకేమీ కాదన్న ధోరణి దాటి ఎవరికి వారు జాగ్రత్తపడితేనే మరలా మామూలు స్థితికి వస్తాం.

ఎప్పటిలానే ఈ సంచికలో వ్యాసాలూ, కథ, సినిమా కబుర్లూ ఉన్నాయి.

లతా మంగేష్కర్‌పై ఒక ప్రత్యేక వ్యాసం ప్రచురించాము.

చదివి మీ అభిప్రాయాలు తెలియపరచండి.

ఆరోగ్యమే మహాభాగ్యం - నిరోధకమే చికిత్సా నివారణం.

మరలా వచ్చే నెల కలుసుకుందాం!

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, తానా కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ నమస్కారం!

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపురా నీ జాతి నిండు గౌరవము

ఎప్పుడో రాయప్రోలు వారు చెప్పిన వాక్యాలు, ముఖ్యంగా ఆఖరి వాక్యం ఎంతో స్ఫూర్తిదాయకం! అమెరికాలో వున్నా, అంటార్కిటికాలో వున్నా మన చూపు మనదేశం వైపే చూస్తుంది. మనసు అటే పరిగెడుతుంది. తానా తరపున ఇటు అమెరికాలోనూ, అటు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎన్నో కార్యక్రమాలు చేబడుతున్నా, అక్కడున్న స్పందన ఇచ్చే స్ఫూర్తి మాటల్లో వెలకట్టలేనిది. గత రెండు నెలలుగా ఇండియా పర్యటనలో నా అనుభవం ఇది. కళ్లార చూశాక నూతన స్ఫూర్తిని చేకూర్చింది. తానా నిర్వహించే కార్యక్రమాలు సంతృప్తినిస్తున్నాయి.

ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో జనవరి నెలలో వీల్ ఛైర్ ఆసరా వున్న ప్రత్యేక సామర్థ్యం కలవారికి రెండ్రోజుల పాటు క్రికెట్ పోటీలు నిర్వహించాము. దాదాపు పాతికమంది పాల్గొన్నారు.

ఇదొక ప్రత్యేకమైన సందర్భం. గతంలో ఖమ్మంలో మూడు చక్రాల స్కూటర్లు అందించాము.

## President's Message

అవన్నీ అందుకున్న వారు అందించే చిన్న 'థాంక్యూ' వెయ్యేనుగుల బలాన్ని అందిస్తుంది.

బాల వికాస్ చిన్నారులకి ల్యాప్‌ట్యాప్‌లను అందించనపుడు వారి కళ్ళల్లో మెరిసిన కాంతి లోతుగా మనసుని తాకుతుంది.

తానా ఫౌండేషన్ కూడా ఎన్నో సేవా కార్యక్రమాలని విజయవంతంగా నిర్వహిస్తోంది.

ఇక్కడ అమెరికాలో కూడా తానా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

కేవలం సేవా కార్యక్రమాలే కాకుండా, కోవిడ్-19 / ఒమిక్రాన్ వెబినార్లూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద అవగాహనా సదస్సులూ, టాక్స్ సెమినార్లూ నిర్వహిస్తున్నాము.

మన కళలూ, సంస్కృతిని ప్రతిబింబించే ఎన్నో విన్నూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

ఇన్ని కార్యక్రమాలు నిర్వహించడం ఏ ఒక్కరివల్లనో సాధ్యం కాదు. తానా సభ్యులూ, కార్యకర్తలూ అందించే నిరంతర కృషి వలనే ఇటువంటివి సాధ్యం! వీరందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు!

పాఠకులకీ, కార్యకర్తలకీ, అందరికీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు!!

త్వరలోనే ఈ ఒమిక్రాన్ బారి నుండి బయటపడి మనమందరమూ నూతన జీవన స్రవంతిలోకి అడుగుపెట్టాలని ఆశిస్తూ...

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023


**Dr. Hanumaiah Bandla**
*Chairman*


**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*


**Lakshmi Devineni**
*Treasurer*


**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*


**Srinivas Lavu**
*Director*


**Dr. Chowdary Jampala**
*Director*


**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:_________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

FIA HOME FOODS™®

we love food




Welcome to FIA Home Foods...

Meet Mr. Madhukar Nekkanti founder of FIA HOME FOODS, a man who wanted to share his passion and love towards food through authentic home made food products.

He was an all round first class cricketer, cricket coach, Tollywood actor , successful businessman and a philanthropist. He don's many hats and never fails from doing something more magnificent. He mentored many movie stars, sports personalities and startup companies. Priyanka Chopra( from Quantico Series, Baywatch) started her movie career with him before she went on to become a Hollywood star.

His simple and genuine idea of showcasing hidden culinary skills of mothers and housewives on a platform where like minded people meet and exchange the recipes, had led him to start FOODIES IN ANDHRA(FIA).

Through his popularity and the right strategy, FIA has gathered about 90,000 strong active members from all round the world. It is quiet evident to see his ideology transcending onto FIA members. In these few years, since the time of the FIA inception they have done more then 100 Major charities for the needy and the poor in various states. His popularity, motivation and good heart has already made him a youth icon and an amazing person to look up to



**FIATANA10**


COUPON VALID FOR 3 DAYS FROM TANA PATRIKA IS CIRCULATED

**www.fiahomefoods.com**



# TANA SANKRANTHI VIRTUAL CELEBRATIONS

**TANA** Sankranthi Virtual Celebrations 2022 were conducted on Saturday, January 29th, 2021 from 11:30 AM EST onwards. The program was kicked off with anchor Prasanna welcoming the audience and TANA leadership. As customary, the program started with a Ganesh prayer by Krishnakanth Katakota. The second program of the event was a classical dance by Pada Jhari Kuchipudi Kala Kshetram students and choreographed by Aruna Kotapati. Encouraging the local talent and culture, Paatasala kids explained about the Sankranthi festival and its significance in Telugu and the event is coordinated by Paatasala teacher Rajitha Adimulam.




Sunil Koganti, Mid-Atlantic RC thanked the TANA leadership, Harrisburg & Philadelphia teams for their unconditional support and thanked sponsors Alliance Home Mortgage, Spruce Infotech, and TANA Paatasala.

TANA President Sri Anjaiah Chowdary Lavu, Cultural Coordinator Sirisha Tunuguntla addressed the audience and appreciated the Mid-Atlantic Team, and




thanked TANA Harrisburg team for executing this event flawlessly. Satish Chundru, TANA Foundation - Libraries Coordinator along with Harrisburg City Coordinator Venkat Chimmili thanked the current and past TANA leadership for their support and for making this event a grand success.




















TFI singers Satya Yamini and Raghuram Live Music Show were the highlight of the day. Both the singers captivated the audience with their mesmerizing singing along with energetic anchoring by Prasanna. The singers thanked TANA leadership and the Mid-Atlantic team for the opportunity.

Thanks to TV Asia Telugu – Kiran Duddagi and Srinivas for Live telecasting the event and extending the coverage for additional 30 minutes.

# కొండంత అండ - తానా ఫౌండేషన్

## బాలవికాస్ కేంద్రాల చిన్నారులతో సంక్రాంతి సంబరాలు

తానా ఫౌండేషన్ బాలవికాస్ కేంద్రాల చిన్నారులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించింది. బాలవికాస్ కేంద్రాల సమన్వయకర్త రాజా కసుకుర్తి ఈ కేంద్రాల ద్వారా చిన్నారులకి మన పండగుల ద్వార తెలుగు సంస్కృతి సంప్రదాయాలను తెలియచేయటం అభినందనీయమని తల్లిదండ్రులు తెలిపారు. రాజాం లోని తెలగావీధి, బుర్రివీధి, హరిజనవీధి, లచ్చయ్య పేట, తాలాడ, దొసారి, వీపీసీ కాలనీ, మారెడుదబాక కేంద్రాల్లోని అందుబాటులో ఉన్న చిన్నారులతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజాంలోని ప్రముఖులతో పాటు హరిదాసు, గంగిరెద్దు వాళ్లు కూడా హాజరయ్యి మరింత శోభను తీసుకువచ్చారు.







కార్యక్రమానికి సహకరించిన తానా అధ్యక్షులు లావు అంజయ చౌదరి, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, తానా ఫౌండషన్ కార్యధర్శి శశీకాంత్ వల్లెపల్లి, కొశాధికారి శ్రీకాంత్ పొలవరపు, సమన్వయకర్త రాజా కసుకుర్తి గార్లకు, తానా కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ❁






# బాలవికాస్ కేంద్రాల చిన్నారులకి, ట్రైనర్లకి బట్టలు పంపిణీ



బాలవికాస్ కేంద్రాల చిన్నారులకి, ట్రైనర్లకి తానా ఫౌండేషన్ ద్వారా రాజా కసుకుర్తి సమకూర్చిన తానా మరియు తానా ఫౌండేషన్ లోగోతో వున్న బట్టలు పంపిణీ చేయడం జరిగింది.



# వెదురుమూడి గ్రామంలో పాఠశాలకు పుస్తకాల పంపిణీ




జ్ఞానసముపార్జనకు పుస్తకపఠనం అవసరం. చదువుకున్న ప్రతి ఒక్కరు పుస్తకపఠనాన్ని అలవాటుగా మార్చుకుంటే జ్ఞానసముపార్జన సాధ్యమని తానా ఫౌండేషన్ లైబ్రరీస్ కో-ఆర్డినేటర్ చుండ్రు సతీష్ అన్నారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు పుస్తకాలు అందజేశారు. విద్యార్థులకు రాజా కసుకుర్తి సమకూర్చిన పుస్తకాలను చుండ్రు సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చుండ్రు సతీష్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతున్న నేటి కాలంలో పుస్తకపఠనానికి ప్రాధాన్యత తగ్గిందని, దీనిపై తానా ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి సారించి పుస్తకాలను పంపిణీ చేస్తోందన్నారు. తాను పుట్టి పెరిగిన పాఠశాలకు తానా ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

తానా ఫౌండేషన్ ద్వారా విరివిరిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కోవిడ్ సమయంలో కూడా తానా ఫౌండేషన్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విస్తృత కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, రాజా కసుకర్తి తదితరుల సహకారంతో లైబ్రరీస్ కో-ఆర్డినేటర్‌గా ఉన్న తాను, రమణ అన్నె కలిసి ఈ కార్యక్రమం తల పెట్టామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అవసరార్థం కంప్యూటర్లు, ప్రింటర్ కావాలని కోరగా తప్పనిసరిగా అందజేస్తామని సతీష్ హామీ ఇచ్చారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకొని అమెరికాలో ఉన్నా సొంత గ్రామానికి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన చుండ్రు మురళీకృష్ణను సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుండ్రు అచ్యు రామారావు, చుండ్రు నరసింపరావు, చుండ్రు మురళీకృష్ణ, డి. రాఘవులు, జి.పద్మావతి, కె. కృష్ణవేణి, కె.వి. రాంబాబు, వి. వీరబాబు, గున్నం నాగబాబు, సత్తిబాబు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తానా ఫౌండేషన్ సేవలను వెదురుమూడి గ్రామస్తులు అభినందించినారు.



# DISTRIBUTION OF 27 ASU MACHINES

TANA Foundation distributed 27 ASU machines to needy Pochampally weavers in Weavers Colony, Janagama District, Telangana. Chintakunta Mallesam appreciated support from Project Coordinator Raja Kasukurthi and he mentioned Raja Kasukurthi helped a lot of weaver's families through TANA during Covid Pandemic times.

Telangana Pochampally weaver's families appreciated TANA Foundation support and thanked TANA President Anjaiah Chowdary Lavu, Foundation Chairman Venkata Ramana Yarlagadda, Sasikanth Vallepalli and Srikanth Polavarapu for your continued support.

This project was coordinated by Raja Kasukurthi. Thank you Chintakunta Mallesham and Brigredier Gandham for organizing the program.





# DONATED LAPTOPS TO NEEDY STUDENTS

TANA Community Services Coordinator Raja Kasukurthi provided laptops through TANA Foundation Adharana program to Yalamanchali Ravi (B.Tech CSE Third year Student at Agirupalli Engineering College), Kappaganthu Pavani Valli Srilatha (Chartered Accountant student) and Krishna Sahithi Kuppa (Engineering Student).

Vijayawada East MLA Sri. Gadde Rammohan Garu handed over the laptops to the students in Vijayawada.

Thank You TANA President Anjaiah Chowdary Lavu, Foundation Chairman Venkata Ramana Yarlagadda and Foundation Trustee and Adharana Coordinator Ravi Samineni for the support.








# Winter Blankets and Sarees to Healthcare workers and sanitary workers

Distributed winter blankets and Sarees provided by Raja Kasukurthi to Healthcare workers and sanitary workers in Veeravalli, Krishna Dt. Thank You TANA President Anjaiah Chowdary Lavu, Foundation Chairman Venkataramana Yarlagadda and project coordinator Ravi Samineni for the support.








Be a member of India's most lavish club,
Also earn assured rentals from day one to 10 years.

TS RERA No. P02400003653

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
Hyderabad, Telangana - 500034
+919949911000 / +919849066666

# TANA Differently Abled Wheelchair Cricket Cup

Telugu Association of North America-TANA teamed up with Andhra Pradesh wheelchair and Disabled cricket association to host our very first TANA Differently Abled Wheelchair Cricket Cup in Visakhapatnam to encourage and motivate our own to reach their dreams.

I would like to congratulate Andhra Pradesh Team and Telangana Team for taking part in our very first TANA Differently Abled Wheelchair Cricket Cup which was held on January 05 & 06 in Visakhapatnam. There were a total of 35+ players who took part in our first ever cup..

Congratulations to the Andhra Pradesh team for winning our first TANA Differently Abled Wheelchair Cricket Cup. Final score AP scored 231 runs by losing 4 wickets and TS scored 99 runs by losing 6 wickets.

With a positive and strong support system we have successfully coordinated and executed this program, for that there are many people whom I would like to recognize starting with our TANA President Anjaiah Chowdary Lavu and Secretary Sateesh Vemuri for approving this event. Special recognition to our TANA Foundation Chairman Venkataramana Yarlagadda and Secretary Sasikant Vallepalli for considering this program under foundation and supporting it completely. Special thanks to Ravi Samineni for supporting this event under TANA Adharana Program and Sasikant Vallepalli for supporting this event under TANA Cheyutha Program.

There is always a driving force behind every event to be successful, in this case it is none other than Raman Suravarapu. With just 7 days to design and conduct a program is no easy task, he worked day and night with such a short deadline to coordinate with players, scope and finalize a ground, work on all permissions, preparing players itinerary, food/stay arrangements, and players safety. GVMC Deputy Mayor Sridhar Jiyyani, I really appreciate all that you have done for this event. Thank you very much for over watching everything behind the scenes by arrang-












ing a ground, city permissions, modifying the ground so that the wheels chairs can move smoothly and players safety. Sridhar Jiyyani it was my honor to meet and work with you sir. Cheers to many more in future.

A very heartful thanks to all the donors and supporters who have come forward and supported this event- Raja Kasukurthi, Rajesh Yarlagadda, Jayachandra Ramineni, Ravi Samineni, Sasikanth Vallepalli, JP Vejendla. Thank you for believing in and supporting this event.

The amount of positivity and confidence we have filled players hearts with, had made everything and all the hard work worth it! Each and every player left back to their homes with huge SMILE and full of confidence and positivity.

Following are the guests who had supported this event and encouraged all the players- Boddepalli Raghu (AP wheelchair cricket association president), Sridhar Jiyyani (GVMC Deputy Mayor), Tammireddy Shiva Shankar (General Secretary), Gana Venkata Reddy Naidu Pethakamsetti (Gana Babu) (MLA- West Zone).

Following was the schedule for the two day event-






TANA "DIFFERENTLY ABLED"
WHEELCHAIR CRICKET CUP





## Day-1

- Opening ceremony
- Introduction of our TANA Differently Abled Wheelchair cricket cup
- Introduction of both teams and their associations.
- Fallowed by lunch
- Practice match between AP and TS

## Day-2

- Final match toss
- Final match
- Final score
- Closing Ceremony
- Recognizing both teams
- Remarks from guests
- Award the winning team









## Media

https://www.thehindu.com/.../a-show.../article38161359.ece
https://youtu.be/EmPIrua7fxc
https://youtu.be/zEBN7n_hpcs

# Webinar on Current State of COVID-19/OMICRON

TANA presented a webinar to explore the most recent learnings on the virology and epidemiology of Omicron and what this means for the world as SARS-CoV-2 continues to evolve. The web session received a great response and appreciation from the TANA community.

The zoom session was live telecasted on Social Media where 100's of viewers keenly listened in to this highly informative Webinar Session.

Event host, Ram Thota, TANA Regional Coordinator, Northern California, kicked off the event by welcoming all the participants to the webinar followed by introducing TANA President Anjaiah Chowdhary Lavu, and other members of TANA Leadership Present.

Tana President Anjaiah Chowdhary Lavu recognized Dr. Manjula Raguthu for her great service in educating TANA member's on a much needed information session on 'Current State of COVID-19/OMICRON' . He thanked the organizers of the event for bringing this need of the hour event to the TANA community.

Past President Jay Talluri, Secretary Sateesh Vemuri and Community Services Coordinator Raja Kasukurthi recognized and thanked all the attendees, Dr. Manjula, event planning & organizing team and TANA Leadership.

Following the TANA Leadership introduction, Ram Thota, TANA Regional Coordinator, Northern California, introduced the Guest Speaker of the Event, Dr. Manjula




Raguthu, MD and requested her to start the main COVID-19/OMICRON presentation. Dr. Manjula presented on 'Current State of COVID-19/OMICRON' educating the audience on the following topics.

- 'Current State of COVID-19/OMICRON'.
- Information about molecular nature of the Omicron Variant.
- Current thinking of the Omicron strain.
- Recommendations on safe Travel, Masking & COVID Testing.
- CDC Quarantine Requirements
- Vaccination & Booster Shots

The best ways to stay safe from Omicron and future variants.

The Q&A session that followed the main presentation witnessed a high volume of questionnaires related to COVID-19/Omicron Testing, Vaccination, Prevention, De-




tection & Treatment etc. Audience Thanked Dr. Manjula for a great session and TANA for hosting such an informative session.

On behalf of TANA, The lead Organizer Ram Thota (Regional Coordinator, Northern California) thanked all the volunteers, attendees, Guest Presenter Dr. Manjula, and the entire TANA Leadership for their extended support and help in making this event a great success.







# Space Chasers

*A brilliant young professor, shaped by personal challenges, prepares a groundbreaking plan to respond to contact from aliens. With sweeping research, our writer explores the first contact scenario as never before. The real life stakes could be higher than imagined.*

*Around the year 2000, the 12-year-old boy walked with his grandfather alongside the busy roads of Hyderabad, India. He treasured these conversations, basking in a grandparent's wisdom on the big questions of the world. Many children through the ages stare up at the sky, the sun, the stars, and they*

What is it like up there?

What can't we see?

Could there be life somewhere else?

But Manasvi Lingam was no ordinary 12-year-old. In addition to the usual queries, he wondered, Could you have life even if an enormous cloud of gas ends up blocking the sun?

These walks with Manasvi's grandfather may have occurred a stone's throw from rumbling cars and from the daily grind, but they felt far away. The boy was transported. "The real world became a blur," he recalled, looking back as a 33-year-old, "whereas the world of the imagination, of the mind, was rendered more real."

As he grew up, Manasvi's path took a turn toward the practical. He studied engineering physics at the Indian Institute of Technology in Bombay. "I studied engineering in India because that [is the] sort of thing that many people do to get more jobs. Coming from a Third World country, one always has that factor in mind," Manasvi explained with an infectious smile. With broad shoulders and unfailing politeness, he projected competence and reassurance.

Manasvi's interests in what could be awaiting us from beyond never went away. A circuitous path to studying space was in store., and a discovery about himself was also to come: He brought a unique vantage point to a field that cannot exist without new thinking, becoming Assistant Professor of Astrobiology, Aerospace, Physics and Space Sciences at the Florida Institute of Technology. By 2021, he and a mentor prepared to unveil the first-ever textbook on communication with alien life. Around that time, I interviewed Manasvi.

Reflecting on Manasvi Lingam's path allows me also to reflect on what we tap into when we try to understand the implications of alien contact. When Manasvi arrived at the University of Texas, Austin, in 2010 as a graduate student with tentative plans to spe-

cialize in condensed matter physics, he found that the culture in Texas was not all that different from the old Hollywood Turner Classic movies from the 1930s and 40s that were broadcast in India when he was a child.

Manasvi explored studying astronomy but found that the research being done there was not his "cup of tea." He contacted his advisor, physicist and applied mathematician Philip J. Morrison, to discuss his options. Manasvi decided to focus on plasma physics from a mathematical standpoint. Manasvi's mind had the ability to jump to ambitious practicalities of ideas that seem abstract to many. He recalled that plasma physics had "some appeal to it that maybe it could help solve the energy crisis to some degree."

Though childhood conversations with his grandfather maintained a place in his heart, Manasvi usually refrained from sharing his interest in astronomy and extraterrestrial life with others. Manasvi described his often-solitary working style as being similar to the character Ekalavya from the ancient Indian epic, the Mahabharata.

Manasvi became a postdoctoral research associate at Princeton University after finishing his PhD in plasma physics. While there, Manasvi decided to test the waters to pursue his lifelong interest in astronomy. At the time, thinking about and talking about the search for extraterrestrial life was far removed from the core of plasma astrophysics. Like Ekalavya, Manasvi was ready to learn more about this field in an introverted way.

Okay, I have some interesting ideas, let me just put them to paper, Manasvi thought to himself. He submitted research to a journal as an experiment. "I was quite naive about the whole thing and it was good in a way because if I had begun to overthink everything, then maybe I wouldn't have gotten around to experimenting," Manasvi had told me. "Before you know it, you're over-thinking things and debating the pros and cons."

Manasvi believed painting to be similar to astrobiology in some aspects. "Both are about harnessing the forces of one's imagination [and] both these disciplines offer a means of creating imagined worlds."

For Manasvi, his work on communication with aliens hinged on the existence of intelligent non-microbial extraterrestrial life, for which there had never been a consensus in astronomy. Manasvi was taking a risk by submitting this research paper.

Fortunately for Manasvi, naivete helped him have "a good experience" - one that paid off. Manasvi's paper "Interstellar Travel and Galactic Colonization: Insights from Percolation Theory and the Yule Process" was published in the Astrobiology journal, a feather in the cap for any young scientist.



Professor Abraham "Avi" Loeb gathered a team at Harvard University. For Loeb, mobilizing younger scientific thinkers with diverse backgrounds was key to breaking the logjam of old ideas. "It's the fact that they have no baggage," the professor explained. "They're fresh. They come to the scene without any ego [and the] related strings attached to them." Manasvi, from Loeb's vantage, seemed to come out of nowhere, and that was thrilling.

Although Manasvi had envisioned his working style as similar to the solitary Ekalavya, he ultimately found a series of mentors who influenced his approach to his work, allowing him to cast aside the metaphorical clay teacher. Loeb connected Manasvi with Andrew H. Knoll, the Fisher Professor of Natural History at Harvard University, to help Manasvi work through his theories.

Manasvi met with Knoll every four-to-six weeks to discuss topics ranging from the history of life on Earth to planetary exploration. Manasvi said that Knoll taught him two things often neglected in academia: taking an inclusive approach to scientific issues and how to be a "decent and well-rounded human being." Drawing from different disciplines meant the possibility of escaping conventional wisdom when considering reaching intelligent life. "It's very indicative that one doesn't have to do research with a given faculty," Manasvi explained. "I learned a lot about the general practices of science and how to think about things in a holistic matter."

Professor Knoll found that Manasvi always seemed to have done his reading ahead of their conversations and "didn't simply sit at [his] feet to learn what geologists had to say." Manasvi drove the discussions through his curiosities and would ask questions of Knoll such as: Does the star matter? "My abiding memory of those discussions is his curiosity in learning beyond their disciplinary boundaries," Knoll recalled their lively exchanges with a smile. "To be a scientist in the 21st century, we all have to do that."

Loeb and Manasvi decided to write a book of their own about communication with aliens — one they would style as a textbook, a manual for an all-but-inevitable future when contact begins. "[Books on] astrobiology deal almost exclusively with microbial life, and those on SETI almost exclusively with technological, intelligent life," Manasvi explained. "Our primary goal was to place both of them on an equal footing and show that they are complementary to one another and share deep connections with one another."

Manasvi found a unique path to becoming an astrobiologist. "It's been a very winding route but I like to think that every step of the way, even if it's not directly related to astrobiology, there were definitely things that I learned from those other fields which have proven to be useful."

His textbook with Loeb on alien communication, Life in the Cosmos: From Biosignatures to Technosignatures, is slated for publication in June 2021.

If contact is made with aliens, Manasvi believes "it is better to be on the safe side" so humanity is not destroyed. Still, Manasvi thinks that some sort of signal from unknown life could "deepen the worldview of naysayers who think that humans are the only intelligent species."



నివాళి

❖ మహమ్మద్ ఖదీర్‌బాబు

## ఆజ్ ఫిర్ జీనే కి తమన్నా హై

# ఒకే లత

*అమమ్మ ఆమె పాటను  తొమ్మిది గజాల చీరగా చుట్టుకుంది.*
*అమ్మ ఆ పాటనే  సల్వార్ కమీజ్ చేసుకుని కాలేజ్‌కి వెళ్లింది.*
*పాపాయి ఆ పాటను  జీన్స్‌లా తొడిగి పెరట్లో వానకు గంతులేసింది.*
*కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు తరాలు పూసి ఫలాలయ్యాయి.*
*కాని దేశం ఆ మహా గానవృక్షానికే  చెవి ఒగ్గుతూ వచ్చింది.*
*కాలం ఒక శతాబ్దాన్ని కత్తిరించి  లతాకు బహూకరించింది.*
*ఇకపై భావితరాలన్నీ తమ యుగ సమయాన్ని లతాకు అంకితం ఇస్తాయి.*
*అనుకరణకు సాధ్యం కాని సువర్ణ చరిత్రలు కొన్నే సంభవిస్తాయి.*
*లతా ఒక్కటే.*
*ఒక అపురూప దేశానికి ఒక అపురూప గాయని.*

*అజీబ్ దాస్తాన్ హై యే కహా షురూ కహా ఖతమ్*
*ఏ మంజిలే హై కౌన్‌సీ నా తుమ్ సమజ్ సకే నా హమ్...*

స్టూడియోలో మేకప్ వేసి డైరెక్టర్ ముందు ప్రవేశ పెట్టారు లతను. 13 ఏళ్ల అమ్మాయి. బాల నటి. మరాఠి సినిమాల్లో యాక్ట్ చేస్తే కాసిని డబ్బులు వస్తే ఇంటిని నెట్టుకు రావాలని వచ్చింది. డైరెక్టర్ చూసి, ముఖం చిట్లించి, 'ఆ కనుబొమలు సన్నగా చేయండి. నుదురు చిన్నగా ఉంది. జుట్టు కత్తిరించి పెద్దగా కనిపించేలా చూడండి,' అని పనిలో పడ్డాడు. లతను తీసుకెళ్లారు. మేకప్ సవరించారు. లత యాక్ట్ చేసింది. ఇంటికి వచ్చి తల్లిని పట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. 'నాకు యాక్టింగ్ ఇష్టం లేదమ్మా... ఇంటి కోసమనీ...' తల్లి వెన్ను నిమురుతూ ఉండిపోయింది. కాని జుట్టు కత్తిరించి చిన్న నుదురును పెద్దగా చూపిన ఆ అమ్మాయి నుదుటి రాత గురించి ఎవరికి తెలుసు? ఒక్క తండ్రికి తప్ప. ఆ తర్వాత కనీసం 70 ఏళ్ల పాటు దిగ్భ్రమగా చూసిన ఈ దేశ సంగీత అభిమానులకు తప్ప.

*బచ్పే మన్ కే సచ్చే*
*సారె జగ్ కే ఆంఖోకె తారే...*

సంచార థియేటర్‌తో ఊళ్లు తిరిగి నాటకాలు వేసే దీనానాథ్ మంగేష్కర్‌కు పెద్ద కూతురు లత. ఆమె తర్వాత ఇంకో నలుగురు చెల్లెళ్లు. తమ్ముడు. దీనానాథ్ పాడేవాడు. నటించేవాడు. విద్యార్థులకు ఇంట్లో సంగీత పాఠాలు నేర్పేవాడు. లతకు తండ్రి అంటే ఆరాధన. ఆయన చెప్పేది చెప్పనిదీ నేర్చుకునేది. ఐదేళ్లకు రాగం తెలుసుకుంది. తొమ్మిదేళ్లకు తండ్రి సరసన కూచుని స్టేజ్ మీద పాడి తన వంతు అయ్యాక తండ్రి పాడుతూ ఉంటే ఆయన ఒడిలో పడుకుని నిదురపోయింది. తండ్రిని విపరీతంగా ప్రేమించే ఆడపిల్లలకు తండ్రి చనిపోతే ఆ కోపం లోపల రాతిశిలలా ఉండిపోతుంది. 42 ఏళ్లకు చనిపోయాడు దీనానాథ్. అతనికి జోతిష్యం తెలుసు. అమ్మా... నువ్వు చాలా పెద్ద గాయనివి అవుతావు... ఇంటికి ఆధారం అవుతావు అని చెప్పి మరణించాడు లతతో. ఎదిగీ ఎదగని అమ్మాయి. ఆ ఒక్కరోజు గుండెలు పగిలేలా ఏడ్చి మళ్లీ మాటే లేనట్టుగా కొన్నాళ్లు మొద్దుబారి ఉండిపోయింది. ఆ తర్వాత మెల్లగా కూడగట్టుకుని 'నేను డబ్బులు సంపాదిస్తానమ్మా. ఎలాగో చెప్పు,' అని తల్లిని అడిగింది. అదిగో ఆరోజు నుంచి కష్టపడటం మొదలెట్టిన లత మొన్న శాశ్వత నిద్ర పోయేంత వరకూ విశ్రమించలేదు.

ఉంటే పనితో. లేకుంటే ముప్పిరిగొనే జ్ఞాపకాలతో.

*చల్తే చల్తే యూహీ కోయీ మిల్ గయాథా*
*సరే రాహ్ చల్తే చల్తే...*

హీరోయిన్ నందా తండ్రి మాస్టర్ వినాయక్ సినీ దర్శకుడు. లత తండ్రికి మిత్రుడు. 'అమ్మా... మీరంతా నాతో వచ్చేయండి,' అని తన సినిమా కంపెనీ కోసం కొల్హాపూర్ తీసుకెళ్లాడు. అక్కడ లత అతని కంపెనీలో నెల జీతానికి పనిచేసింది. యాక్టింగ్ లేదా నటన. కాని ఆమెకు గాయని కావాలని ఉంది. కె.ఎల్.సైగల్‌ని విని విని అలా మెరవాలని అనుకుంది. అయితే గాయని కావడం అంత సులువా? ఆ రోజులు ఎలాంటివి? నూర్జహాన్ గానసామ్రాజ్ఞి. ఏలుతూ ఉంది. షంషాద్ బేగం, జొహ్రాబాయి, అమీర్ బాయి కర్నాటకీ, రాజ్‌కుమారి స్టార్స్. ఒకరకంగా సినిమాపాటపై పంజాబ్, లాహోర్‌ల పెత్తనం. ఆ రోజుల్లో మైక్, టెక్నాలజీ ఎవరికీ పెద్దగా తెలియదు కనుక పెద్ద గొంతుతో ఖంగున పాడేవాళ్లదే కాలం. వీరితో పాటు సురయ్య వంటి సింగింగ్ స్టార్స్, గీతాదత్ వంటి సూపర్ టాలెంట్ ఫీల్డ్‌లో ఉన్నారు. వీళ్ల మధ్య లలిత, కోమల, సన్నటి గీత వంటి మరాఠా గొంతు లత ఉనికి సంపాదించాలి. ఎలా? అవును. ఎలా?

*ఆజారే మైతో కబ్ సే ఖడీ ఇస్ పార్*
*ఏ అఖియా థక్‌గయే పంథ్ నిహార్...*

బెంగాల్‌లో బ్రిటిష్ వారి తోకకు నిప్పంటించేంత పనిచేసి బొంబాయి పారిపోయి వచ్చిన సంగీత దర్శకుడు అనిల్ బిస్వాస్ మొదట కనిపించాడు. పాపులర్ రాగాలను సినిమాపాటలకు జతచేసి చూసిన జెయింట్ గులామ్ హైదర్ పరిచయమయ్యాడు. లతకు పాట ఇద్దాం అనుకున్నారు ఇద్దరూ. కాని నిర్మాతలకు డబ్బులు కావాలి. మార్కెట్ ఉండాలి. 'ఈ సన్న గొంతు అమ్మాయి మన లావు గొంతు హీరోయిన్లకు సరిపోదు' అనేవారు. లెక్కచేయని వీళ్లిద్దరూ లతను తీర్చిదిద్దారు. 'హీరోయిన్ బాధ నీ బాధే అనుకో పాట బాగా వస్తుంది,' అని గులామ్ హైదర్ నేర్పించాడు. 'మైక్ ముందు ఊపిరి ఇలా తీసుకుని వదలాలి,' అని అనిల్ బిస్వాస్ చూపించాడు. 'ఇవన్నీ



సరే... ఉర్దూ రాకపోతే నీ కథ అంతే,' అని దిలీప్ కుమార్ హెచ్చరించాడు. ఆరోజుల్లో ప్రతి పాటలో ఉర్దూ ఎక్కువగా ఉండేది. ముస్లిం లిరిసిస్ట్‌లు ఎక్కువ. లత అన్నీ నేర్చింది. బ్రేక్ కావాలి. కాని ఆ బ్రేక్ మరోవిధంగా వచ్చింది. దేశం విడిపోయింది. నూర్జహాన్ పాకిస్తాన్ వెళ్లిపోయింది. సురయ్య, గీతదత్ వ్యక్తిగత బాదరబందీల్లో పడ్డారు. షంషాద్ బేగం రెమ్యూనరేషన్ ఎక్కువ. అప్పుడు లత అక్కరకొచ్చింది. 1949. మహల్ సినిమా పేరు. సంగీత దర్శకుడు ఖేంచంద్ ప్రకాష్, దర్శకుడు కమాల్ అమ్రోహీలు లతను టేకుల మీద టేకులు తీయించి 'ఆయేగా ఆయేగా ఆనేవాలా ఆయేగా' పాడించారు. అదే సంవత్సరం నౌషాద్ ఆమె చేత అందాజ్‌లో, రాజ్‌కపూర్ బర్‌సాత్‌లో పాడించారు. మూడూ ఆ సంవత్సరమే విడుదలయ్యాయి. 'ఆయేగా ఆయేగా' సూపర్‌హిట్ అయ్యింది. లత పేరు దేశానికి తెలిసింది. తదుపరి అంతా ఆమె కనుసన్నల్లో మెలగబోనున్న పాట.

*పంఛి బనూ ఉడ్‌తి ఫిరూ మస్త్ గగన్ మే*
*ఆజ్ మై ఆజాద్ హూ దునియా కే చమన్ మే...*

దర్శకుడు సి.రామచంద్ర ఆమెకు సన్నిహితం అయ్యాడు. అల్‌బేలాలో 'ధీరేసే ఆజారె అఖియన్ మే'... పాడించాడు. హేమంత్‌కుమార్ నాగిన్‌లో 'మన్

డోలే మేరా తన్ డోలే' పాడించి సీట్ల కింద పాము లొచ్చాయేమోనని ఉలిక్కిపడి చూసేలా చేశాడు. సలీల్ చౌదరి పరాఖ్‌లో 'ఓ సజ్‌నా బరఖా బహార్ ఆయీ'ని షెహనాయిలా పలికించాడు. ఎస్.డి.బర్మన్ 'మోర గోర అంగ్ లైలై'తో... కృష్ణపింఛాన్ని ఆమె పాటకు తగిలించాడు. గతంలో పాట పరిమితుల్లో ఉండేది. ఇప్పుడు లత వచ్చింది. ఏ స్కేల్‌లో అయినా ఏ రేంజ్‌లో అయినా పాటను చేయవచ్చు. లత సంగీత దర్శకుల్ని లిబరేట్ చేసింది. గీతంలో భావం... భావంలో గీతం... లత వల్ల వారికి సాధ్యమైంది.

*ఆప్ కీ నజరోంనే సంఝూ ప్యార్ కే కాబిల్ ముఝే*
*దిల్‌కి ఏ ధడ్‌కన్ ఠెహెర్‌జా మిల్‌గయీ మంజిల్ ముఝే...*

మనది సంప్రదాయ దేశం. 'సంప్రదాయం' పాటించడం అనేది పురుషుడికి కంపల్సరీ కాదు కాని స్త్రీ కచ్చితంగా పాటించాలి. ఆమె కట్టు, బొట్టు, వేష ధారణ, నడవడిక, పాట... మెత్తగా, నమ్రతగా, ఒప్పు కోలుగా, పురుష ఆశ్రితంగా ఉండాలి. హీరోయిన్ల పాత్రలన్నీ అలాగే ఉండేవి. వారికి తగినట్టుగా లత గొంతు. నర్గిస్, నూతన్, మీనాకుమారి, ఆశాపరేఖ్, వహీదా రెహమాన్... వాళ్ల తెర పాత్రల ప్రేమలు, సంఘర్షణలు, విరహాలు, విషాదాలు... అన్నీ లత తన గొంతులో పలికించింది. 'తుమ్హీ మేరి మందిర్... తుమ్హీ మేరి పూజా'... అని ఖాందాన్‌లో సునీల్‌దత్ కాళ్ల మీద పడే నూతన్‌ని, 'అల్లా తేరో నామ్ ఈశ్వర్ తేరో నామ్' అని హమ్ దోనోలో దైవాన్ని శరణుజొచ్చే నందాని, 'లగ్ జా గలే కి ఫిర్ ఏ హసీ రాత్ హో నా హో' పాటలో ప్రేమికుడిని ఆరాధించే సాధనాని చూసి లత పాటలో తమను పోల్చుకున్నారు సగటు భారతీయ వనితలు. వారి ఉదయాలు, సాయం త్రాలు, కళ్లాపి వేళలు, కునుకు సమయాలు ఆమె పాటతో నిండిపోయాయి. ప్రతి ఇంట్లో అమ్మ, భార్య, కూతురుతో పాటు ఇప్పుడు ఉండే మరో స్త్రీ లతా.

*చలో దిల్ దార్ చలో చాంద్ కే పాస్ చలో*
*హమ్ భి తయ్యార్ చలో*

సినిమా సంగీతం పురుష ప్రపంచం. మగ నిర్మాతలు, దర్శకులు, హీరోలు, సంగీత దర్శకులు



## యే మేరే వతన్ కే లోగో

1962. ఇండో-చైనా యుద్ధం. ఘోరమైన ప్రాణ నష్టం జరిగింది. దేశం భావోద్వేగాల్లో మునిగి పోయింది. 1963 గణతంత్ర దినోత్సవం ఈ భావో ద్వేగాలను పట్టించుకునే విధంగా సాగాలని నెహ్రూ ఆధ్వర్యంలో సినిమా సంగీతకారులకు ఆహ్వానం వెళ్లింది. ఢిల్లీకి వచ్చి సినిమా టీమ్‌లు పాటలు పాడాలి. ఆ ఆహ్వానం అందుకున్నవారిలో సి. రామ చంద్ర ఉన్నాడు. ఆయన అప్పటికప్పుడు దేశభక్తి పాటలు రాయడంలో అందెవేసిన ప్రదీపను పిలి పించి పాట రాయమన్నాడు. ప్రదీప్ వెంటనే 'యే మేర వతన్ కే లోగో జర ఆంఖోమే భలో పానీ' పాట గొప్పగా రాసి ఇచ్చాడు. ఆ పాటను ఢిల్లీలో లత పాడింది. వేదిక మీద ఆ పాట వింటున్న నెహ్రూ పాట ముగిసే సమయానికి కన్నీటిముద్ద అయ్యాడు. నెహ్రూనే కదిలించగలిగిన స్థాయిలో ఆ పాటను రాసి నందుకు ప్రదీప్‌కు, పాడినందుకు లతకు ఎంతో కీర్తి వచ్చింది. ఇప్పటికీ ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం రోజు, గణతంత్ర దినోత్సవం రోజు తప్పక ఆ పాట దేశమంతా మోగుతూనే ఉంటుంది.

అయితే చిన్న వివరం ఏమిటంటే ఆ పాట పాడే సమయానికి లతాకు, సి.రామచంద్రకు స్నేహం చెడింది. అందువల్ల సి. రామచంద్ర ఆ పాటను ఆశాభోంస్లే చేత ఢిల్లీలో పాడించాలనుకున్నాడు. ఆ సంగతి ఆశాకు చెప్పేశాడు. కాని ఈ సంగతి ప్రదీప్ ద్వారా తెలుసుకున్న లతా తానే పాడతా నని చెప్పింది. ఇరకాటంలో పడ్డ సి.రామచంద్ర అక్క చెల్లెళ్లు ఇద్దరితో పాడించాలనుకున్నాడు. కాని లతా ఆశా తనతో కలిసి పాడానికి అంగీకరించలేదు. ఎందుకొచ్చిన గొడవ అని ఆశా తప్పుకుంది. కాని ఆ తర్వాత ఆ పాటకు లతాకు వచ్చిన కీర్తి చూసి చాలారోజులు అక్కను క్షమించలేకపోయింది.

సినిమాను నిర్ణయిస్తారు. కథను, పాటను నిర్ణయిస్తారు. ఎవరు ముందో ఎవరు వెనుకో నిర్ణయిస్తారు. ఇందరి మధ్యన ఇందరితో వేగుతూ గౌరవం, మర్యాద, ప్రాధాన్యం కోల్పోకుండా నిలబడింది లత. రఫీతో ఆమెది ఉత్త ప్రొఫెషనల్ స్నేహం. కిశోర్‌కుమార్ నాన్ సీరియస్ కనుక అట్లాంటి వారికి బెత్తెడు తక్కువ గౌరవం దక్కుతుందని ఆమెకు తెలుసు. ముఖేష్ గాత్రం'లిమిటెడ్'. ఆయనను సులభంగా ఓడించ గలదు. మన్నా డేకు హీరోలు లేరు కనుక అతను తారస పడినప్పుడు చూడొచ్చు. ఈ అంచనాలతో లత పాటను కొనసాగించింది. బెస్ట్ డ్యూయెట్స్‌తో పాటు సోలోలకు చోటు సాధించుకునేది. ఒక్కోసారి మేల్ సింగర్స్‌కు మంచి సోలో కుదిరితే పట్టుబట్టి సన్నివేశం కల్పించమని కోరి తాను అదే సోలోను పాడేది. 'భీగీ రాత్'లో 'దిల్ జో నా కెహె సకా' రఫీ సోలో. లత కూడా పాడింది. 'మంజిల్'లో 'రిమ్ జిమ్ గిరె సావన్' కిశోర్ సోలో. లత కూడా పాడింది. చదరంగం బల్లపై నిల వడం ముఖ్యం. ఎవరు ఎవరిని ఓడించాలన్నది తర్వాత.

*రసిక్ బల్‌మా హాయే*
*దిల్ క్యూ లగాయా జైసే రోగ్ లగాయా...*

సినిమా అంటేనే పోటీ. అక్కడ ఉంటే దానికి సంబంధించిన ఆట అంతా ఆడాలి. అది ఒకెత్తు. కాని ఆ ఎత్తుతోనే ఎవరూ రంగంలో నిలువలేరు. ఏవైనా విలువలు పాటిస్తే తప్ప. లత తన జీవితంలో ట్యూన్ కంటే లిరిక్‌కు విలువ ఇచ్చింది. భావం ముఖ్యం. అది గొప్పగా ఉంటేనే ఆమె పాడుతుంది. నాసిగా ఉంటే పాడదు. 2011లో *సత్‌రంగి పారాచూట్*కు చివరి పాట పాడేవరకూ ఆమె ఈ సూత్రాన్నే పాటించింది. ఆమె చాలా డబ్బు తీసుకుంది. కొన్ని మంచి పాటలను రూపాయి పారితోషికంతో పాడింది. రాజ్ కపూర్ మొహమాట పెట్టి *సంగం* కోసం 'మై క్యా కరూ రామ్ ముఝే బుడ్ఢా మిల్ గయా' పాడిస్తే మోటు సరసం ఉన్న ఆ పాటను పాడినందుకు తనను తాను క్షమించుకోలేదు. రాజ్‌కపూర్‌ను క్షమించలేదు. అతని సినిమాలకు పాడలేదు. రాజ్‌కపూర్ చాలా రాయబారం చేసి బాబీ కోసం ఆమె చేత పాడించుకోవాల్సి వచ్చింది.



అత్యంత ప్రతిభ ఉన్న వారిని జనం ఆదర్శంగా తీసుకుంటారని అనుసరిస్తారని ఆమెకు తెలుసు. పాట తన దగ్గర ఉంది కదా అని కచ్చేరీలు, వరల్డ్ టూర్‌లు అంటూ దుబారా చేయలేదు. స్టేజీలెక్కి ఎవరితో అంటే వారితో పాడలేదు. టెలివిజన్‌లో ఇరవై నాలు గ్గంటలు కనిపించలేదు. పిచ్చి పిచ్చి యాడ్స్ చేసి డబ్బు సంపాదించాలనుకోలేదు. రాజకీయాల్లో చేరాలను కోలేదు. ఆమె అడిగితే రాజ్యసభ సీటు, ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్ పదవి వచ్చును. కాని అడగలేదు. తను గాయని. పాట వినిపించే సందర్భాల్లోనే కని పించాలని నియమం పెట్టుకున్నది. అందుకే ఆమెకు ఈ దేశంలో ఆమెకు ఎవరికీ రానంత గౌరవం వచ్చింది. భారతరత్న వరించింది.

*రజనీ గంధ ఫూల్ తుమ్హా రే*
*మెహెకే యూహీ జీవన్ మే...*

లత పాటల పూలు పరిమళభరితం అవుతూనే వచ్చాయి. బర్మన్ వెళ్లి రెహమాన్ వచ్చాడు. ఆమె

### నిదురపోరా తమ్ముడా

లతా మంగేష్కరకు సౌత్ గాయనీ గాయకుల పట్ల అంతగా గౌరవం ఉందోలేదో తెలియదు. కాని ఒకసారి మద్రాసు వచ్చినప్పుడు అప్పటికి దక్షిణాదిన విఖ్యాతుడిగా ఉన్న సుసర్ల దక్షిణామూర్తి అడిగితే కాదనలేక 'నిదుర పోరా తమ్ముడా' పాట రికార్డు చేసింది. సంతానంలో ఆమె పాడిన ఆ పాట మధురం. ఆ తర్వాత చాలా ఏళ్లకు ఇళయరాజా సంగీతంలో ఆఖరి పోరాటంకు 'తెల్ల చీరకు తకధిమి తపనలు' పాట పాడింది. వేటూరి రాసిన ఆ పాటలో లత ప్రతి శబ్దానికి అర్థం అడుగుతుంటే బాలూ వివరించి చెప్పడానికి ప్రయత్నం చేశారు.



ఆమె ఒక మొండిఘటం

లతలో తెలిసిన మనిషి ఎంత ఉన్నదో తెలియని మనిషి అంత ఉన్నది. పట్టుదల జాస్తి. గెలవాలన్న మొండితనం. తన సామర్థ్యం తనకు తెలుసు కనుక మిగిలిన వారు అక్కర్లేదన్నంత అహం. పొగడ్తలు ఆమెవే. విమర్శలూ ఆమెకే. లత చిన్నాపెద్ద తగాదాలు పెట్టుకోని సంగీత దర్శకులు లేరు. సి.రామచంద్ర, ఎస్.డి.బర్మన్‌లను ఆమె కొన్నాళ్లు బాయ్‌కాట్ చేసింది. పాట పాడి రెమ్యూనరేషన్ తీసుకున్నాక దాని సంగతి పట్టించుకోవాల్సిన పనిలేదు అని రఫీ అభిప్రాయం. కాని రికార్డులు అమ్ముడైనంత కాలం రాయల్టీ ఇవ్వాల్సిందే అని లత వ్యాపారసూత్రం. తన మాటను పడనివ్వడంలేదని రఫీతో కొన్నాళ్లు పాడటం మానేసింది. ఆమె దగ్గర చాలా పదునైన వ్యంగ్యం ఉంది. శంకర్ జైకిషన్‌లోని శంకర్ గాయని శారదతో పాటలు పాడించడం ఆమెకు ఇష్టంలేదు. శారద, శంకర్ సన్నిహితం అని ఆమెకు తెలుసు. 'ప్రేమ గుడ్డిదని తెలుసుగాని చెవిటిదని మొదటిసారి తెలుసుకున్నాను,' అని కామెంట్ చేసింది శారద అపస్వరాలను శంకర్ భరించే తీరు చూసి.

తండ్రి మరణించి కుటుంబం నానా కష్టాల్లో ఉండగా చెల్లెలు ఆశా భోంస్లే తమ మేనేజర్ గణపత్ రావు భోంస్లేను పెళ్లి చేసుకొని వెళ్లిపోవడం లత క్షమించలేదు. ఎన్నో ఏళ్లు ఆశాను దూరం పెట్టింది. భర్త ఇంటి నుంచి ఆశా పారిపోయి వచ్చినా కనికరించలేదు. వాళ్లిద్దరూ డ్యూయెట్స్ పాడాల్సి వచ్చినప్పుడు తను ఆశా ముఖం చూడకుండా డైరీ అడ్డు పెట్టుకుని పాడేది. క్యాబరే పాటలు చేస్తున్న హెలెన్‌కు లత పాడదు కాబట్టి ఆశా నిలబడింది.ఆ తర్వాత కాలంలో అక్కచెల్లెళ్లు కలిశారు. 'వీరిద్దరూ కొంచెమైనా చదువుకుని ఉంటే ప్రవర్తనాదోషాలు తగ్గి ఉండేవి,' అని నౌషాద్ అన్నాడు. ముంబైలో కొత్త గాయనులు వీరి ప్రాభవం వల్ల ఊపిరి పీల్చడానికి ఇబ్బందిపడ్డారు. ముఖ్యంగా లతకు భయపడి ఇండస్ట్రీ కొత్త గాయని గొంతును ఎదగనిచ్చేది కాదు. సుమన్ కల్యాణ్‌పూర్, ఆశాలత, వాణి జయరామ్ ఆల్‌మోస్ట్ ముంబై ఖాళీ చేశారు. నాజియాహసన్ వచ్చి 'ఆప్ జైసా కోయి మేరే జిందగీ మే ఆయే' పాడితే ఆ ఫ్రెష్‌నెస్‌కు లత బెంబేలెత్తిందని అంటారు. అనురాధ పౌడ్వాల్ టి సిరీస్ గుల్షన్‌కుమార్ వల్ల నెగ్గుకొచ్చింది. లత కొంత దారి ఇచ్చింది అల్కాయాగ్నిక్, కవితాకృష్ణమూర్తిలకే. ఇప్పటి కాలంలో శ్రేయ ఘోషాల్, సునిధి చౌహాన్ ఇష్టం అని ఆమె చెప్పుకుంది. లత తన ఇంటి ఎదురు రోడ్డుమీద ఫ్లై ఓవర్ వేయడానికి ఒప్పుకోలేదు... ట్రాఫిక్ అంత రొదం అని. ముంబై ఖాళీ చేస్తాను అంటే ప్రభుత్వం వెనక్కు తగ్గింది.

ఇంత మొండితనం ఉన్న లత అంతే మొండితనంతో తండ్రి పేరున దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్‌ను కట్టి ప్రజలకు అప్పజెప్పింది. ❀

ఉంది. శ్రీదేవి వెళ్లి కాజోల్ వచ్చింది. ఆమె ఉంది. యశ్‌చోప్రా వెళ్లి కరణ్ జోహార్ వచ్చాడు. ఆమె ఉంది. నెహ్రూ నుంచి మోడీ వరకూ ఆమె ఉంది. బొంబాయి నుంచి ముంబై వరకూ ఉంది. సినీ పరిశ్రమలో ఆమె. ఆమెలో సినీ పరిశ్రమ. రంగు బార్డర్ ఉండే తెల్ల చీర, రెండు జడలు, చిన్న బొట్టు, చెరగని చిరునవ్వు, ప్రత్యూష పవనం వంటి గళం, మైదానం చేరిన నది గాంభీర్యం, అంబరాన్ని చీల్చే శిఖరపు వినమ్రత... ఇవీ లతామంగేష్కర్. పాటకోసం పుట్టింది. పాటను పూసింది. పాటై కనుమరుగైంది. రుతువులు అలుపెరగక వర్తులంలో పదే పదే తాకినట్టు ఆమె పాట కూడా సదా మనల్ని తాకుతూనే ఉంటుంది.

*రహే న రహే హమ్ మెహెకా కరేంగే*
*బన్ కే కలీ బన్ కే సబా బాగ్ ఏ వఫా మే...*




✻ అట్లూరి పిచ్చేశ్వర్రావు



# వింత మరణం



గతకాలపు మరుగున పడ్డ గొప్ప రచయితల్లో అట్లూరి పిచ్చేశ్వర్రావు ఒకరు. రాసిన కొద్ది కథలు స్పష్టమైన సామాజిక దృక్పథాన్ని ప్రదర్శిస్తూ, సున్నిత మానవ సంబంధాలను స్పృశిస్తూ ఉంటాయి. కన్నవీ విన్నవీ, పిచ్చేశ్వర్రావు కథలు వంటి కథా సంపుటాలు, కొన్ని రేడియో నాటికలతో పాటు హిందీ, ఉర్దూ నవలలు, కథలు తెలుగులోకి అనువాదం చేశారు. వీరి రష్యన్ నవలానువాదాలు- ఆదర్శ జీవులు, అపరాజిత, పారిస్ పతనం వంటివి ఆరోజుల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయి. 12 ఏప్రిల్ 1925న జన్మించిన వీరు కృష్ణా జిల్లా చౌటపల్లిలో జన్మించిన వీరు భారత నౌకాదళంలో కొద్ది రోజులు పనిచేసిన అనంతరం మద్రాసు వచ్చి సినిమారంగంలో స్థిర పడ్డారు. నమ్మినబంటు, ఇల్లరికం, చివరకు మిగిలేది వంటి సినిమాలకు స్క్రిప్ట్ రచయిత. 29 సెప్టెంబర్ 1966న మద్రాసులో మరణించారు. ఇటీవలే వీరి పుస్తకం 'అట్లూరి పిచ్చేశ్వర్రావు కథలు' పునర్ముద్రణ పొందింది. ఈ పుస్తకాలు telugubooks.inలో దొరుకుతాయి.

నిన్న సాయంత్రం నీకు కన్పించి, కుశల ప్రశ్నలు వేసి నవ్వుతూ, పేలుతూ మాట్లాడిన మనిషి చనిపొయ్యా డని వుదయం వెలువడ్డ పత్రికల్లో చూస్తే ఏమౌతుంది? చెప్పడం కష్టం. ఆ వ్యక్తిదివరకు గుండెజబ్బుతో బాధ పడుతున్నాడని తెలిసినాసరే, కొద్దిరోజుల్లో అతనెలాగూ చనిపోతాడనే విషయం నీకు తెలుసున్నాసరే, క్రిందటి సాయంత్రం కలుసుకోవడమే చివరిసారి కలయికని అనుకోవడం ఒక పట్టాన సాధ్యంగాదు. విశ్వనాథం గారు చనిపొయ్యాడని వుదయం పత్రికల్లో చదవగానే నాకలాగే అనిపించింది, నిజమేనా! అని.

"నేను గొప్పవాణ్ణేనన్న సంగతి మరచిపోకండి రావుగారు!" అన్నాడు ఆ క్రిందటి సాయంత్రం నేనాయన దగ్గర శలవుతీసుకున్నప్పుడు; అని యీ చెవి నుంచి ఆ చెవివరకూ నవ్వాడు బోళాగా. నవ్వుతూనే సాగనంపాడు నన్ను వీధిగుమ్మం వరకూ వచ్చి. ఇతరులకలా నవ్వడం చేతగాదు; ఆ నవ్వతని ట్రేడ్ మార్క్.

నాకాయనతో ప్రథమంగా పరిచయం యేర్ప డింది ఎనిమిది సంవత్సరాల క్రితం, ఒక టీ పార్టీలో. నేనప్పుడే ఒక పక్షపత్రిక్కి సినీ విమర్శకుడిగా వుద్యోగంలో చేరాను. అదెన్ని రోజులుంటుందో నాకు తెలియదు. అయితేనేఁ పక్షపత్రిక పక్షపత్రికే; సినీ విమర్శకుడు సినీ విమర్శకుడే. జీతం డబ్బులు రాలే దాకా ఆ పత్రిక వుంటుందో లేదోననే ఆలోచన గూడా కలగలేదు నాకప్పట్లో. పత్రికకు ప్రారంభోత్సవం. పెద్దలూ, పిన్నలూ అందరూ ఆహ్వానితులే; సినీ తారలతో సహా. అందరూ యింతో అంతో పేరున్న వాళ్ళే. అందరూ ఒకరినొకరు యెరిగినవాళ్ళే. మూతి కుడి చివరని వెనక్కిలాగి కనుబొమలెగరేసే పరిచయ మైనా వున్న మనుషులే. నేనే కొత్తవాణ్ణి; ఆ పత్రిక సంపా దకుణ్ణి తప్పితే యింకెవరినీ యెరగనివాణ్ణి. ఆయన గారికి వచ్చిన వారిని గౌరవించడంతోనే సరిపోతుంది.

నా సంగతి నలుగురుతోనూ చెప్పాలని నా తహతహ. నేనీ పత్రిక్కి సినిమా విమర్శకుణ్ణని ప్రపం చానికంతటికీ యెలా తెలియజెయ్యాలా అనే నా తపన. నా యీ గొప్ప పదవిని గురించి, మాట్లాడ్డం మొదలుపెట్టిన పెద్దమనిషితో, యెలా ప్రారంభిస్తే బావుంటుందోనని ఆరోజున అప్పటికే అనేకసార్లు వేసుకున్న రిహార్సల్ మళ్ళీ వేసుకుంటూ నిలబడి పోయాను నలుగురికీ దూరంగా, ఒక మూల.

కాస్సేపున్న తర్వాత, యిలాగాదు యెవరితోనో వొకరితో యెలాగో ఒకలా యేదో ఒక పిచ్చాపాటీ ప్రారంభిస్తేనేగాని బ్రతకలేననిపించింది. చుట్టూ చూశాను అందుకు తగిన వ్యక్తి యెవరా అని. ఆ వ్యక్తి నేను చెప్పింది నమ్మేటట్లుండాలి; నే చెప్పింది విం తర్వాత నన్ను గౌరవిస్తాడనే నమ్మకం కుదరాలి మరి!

నేనలాంటి స్థితిలో వున్నప్పుడూ, విశ్వనాథం గారు నాక్కనిపించింది. ఆ సినీపత్రిక ప్రారంభోత్సవాని కొచ్చినవాళ్ళలోకల్లా నాకాయన వొక ప్రత్యేక రకంగా కన్పించాడు. జుట్టు బాగా నెరసింది. బాగా లావుగా బొద్దుగా వున్నాడు. నెరసిన జుట్టుకి నూనెరాసి వెనక్కి దువ్వాడు. మిగతా వేషమంతా పల్లెటూరి రైతుబిడ్డ సినిమా చూచేందుకని ముస్తాబై పట్టణానికొచ్చి నట్లుంది. ఆ టీపార్టీ జరిగే హాలంతా ప్రతిధ్వనించేట్లు నవ్వుతూ మాట్లాడుతున్నాడు చుట్టూ కూర్చున్నవాళ్లతో. దూరాన కూర్చున్న వాళ్ళుగూడా ఆ ట్రేడ్ మార్కు నవ్వు విని, అటువైపే చూచి, అతనెందుకు నవ్వుతున్నాడో తెలీకపోయినా సరే, నవ్వు తెచ్చుకుంటున్నారు.

ఫర్వాలేదు; యీ మనిషి పనికొస్తాడనుకున్నాను నేను.

నెమ్మది నెమ్మదిగా ఆయనగారి దగ్గిరకి చేరు కున్నాను. ఎలాగైతేనేఁ ఆయన కంటబడేట్లు జాగ్రత్త పడ్డాను. దగ్గిరకెళ్లి మాట్లాడితే నాకే ఆశ్చర్యం వేసింది. అక్కడి కొచ్చినవాళ్ళందరినీ అతనెరుగును. ఎవళ్ల కెవళ్లకి యెందుకెందుకు కీర్తి వచ్చిందో గూడా చెప్ప గలిగాడు నేనడిగిందే తడవుగా. నాక్కాస్త దారి దొరికి నట్లనిపించింది.

"మీరేం చేస్తారండీ," అన్నాను సాహసించి.

ఈ చెవినించి ఆ చెవి వరకూ పెదవులు సాచి చిరునవ్వు నవ్వాడు.

‘‘నేనేదో మానవమాత్రుణ్ణనుకోండి; మరి మీరెవరో చెప్పారుగాదు,’’ అన్నాడు.

ఆయన అడగడమేఁవిఁటి, ‘‘సినిమా విమర్శకుణ్ణి,’’ అని అంతవరకూ వేసుకున్న రిహార్సల్స్ డైలాగ్‌ని నేను వాంతి చెయ్యడమేవిఁటి, ఒక్కసారే జరిగిపొయ్యాయి.

‘‘ఇంత గొప్పగా హాస్యఁవాడగలిగినవాణ్ణి నిన్నొక్కణ్ణే సుమా యింతవరకూ నా జన్మలో చూచింది,’’ అని ఫకాలున నవ్వాడు విశ్వనాధంగారు, నా వీపు చరుస్తూ. ‘‘పద, కాస్సేపలా బయటికి పోయి మాట్లాడుకుందాం. పదమరి, చూస్తావేఁ యిక్కడ కూర్చుంటే వూపిరాడదు, పద!’’

ఇద్దరం కలిసి బయటికెళ్లాం. కాస్త దూరం నడచి, కనిపించిన కాఫీ హోటల్లో దూరాం. కాఫీ తాగుతూ, సర్వర్ నూనె గుడ్డతో తుడిచివెళ్లిన జిడ్డుబల్ల మీద మోచేతులు ఆనించుకుని, మాట్లాడుకున్నాం పట్టపగలు ముసురుకునే తెల్లదోమల్ని పక్కకి నెట్టుకుంటూ. ఆ కాస్సేపట్లోనూ, రచయితల్ని గురించి నేను తెలుసుకున్నదింతా అంతాగాదు; నా యిరవయ్యేళ్ల అనుభవం మొత్తాన్నంతా క్రోడీకరించినా, ఆ కాస్సేపట్లో తెలుసుకున్న దానికింద బలాదూరే!

మళ్లీ అడిగాను, ‘‘మీరేం చేస్తారండీ,’’ అని. అతను తప్పకుండా రచయితే అయ్యుంటాడని నా దృఢాభిప్రాయం. రచయిత కాకపోతే, రచయితల్ని గురించి అన్ని విషయాలాయనికి తెలియడం సాధ్యం గాదు. తప్పదు. అతను గూడా రచయితే. లేకపోతే అలా మాట్లాడలేడు, అలా ఆలోచించడం శక్యం గాదు, మనుషుల్ని, పరిసరాల్నీ అలా పరిశీలించడు. అయినా దేశంలో రచయితలందరి పేర్లూ యెరిగిన నేను, అతని పేరింతవరకూ విననేలేదు!

‘‘ఇంకొక రెండు కప్పులు కాఫీ!’’ అన్నాడు సర్వర్‌ని చెయెత్తి పిలిచి. జేబులోంచి సిగరెట్ కేస్ తిసి, నాకొక సిగరెట్ యిచ్చి, తానొక సిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు. లైటర్‌తో యిద్దరి సిగరెట్లూ వెలిగించి, సిగరెట్ కేస్ పక్కకి తోసి, కేస్ మీద లైటర్ పెట్టి, ముందుకు వంగి, ‘‘నేనా? నేపథ్య రచయితని,’’ అన్నాడు.

నేపథ్య సంగీతాన్ని నిర్వహించే సంగీత దర్శకుల పేర్లు గూడా తెలుసు నాకు; నేపథ్య గాయకుల పేర్లు తెరల మీద చూసినవాణ్ని నేను!


‘‘అంటే మీరు ఘోస్టు రైటర్, వ్రాసివాళ్ల పేరూ వీళ్లపేరూ పెడ్తారన్న మాట, పేరున్నవాళ్ల పేరు. అయినా, మీ పేరు మీద గూడా రాసే వుంటారు, రాసే వుండాలి,’’ అన్నాను నేను కంగారు తింటూనే, సాధ్యమైనంత జాగ్రత్తగా.

‘‘లేదు, నేను వ్రాయలేదు.’’

‘‘యేఁ యెందుకని?’’

ఇంతలో కాఫీ వచ్చింది. కాఫీ గ్లాసు పట్టుకుని, బల్లమీద ముందుకూ వెనక్కీ జరుపుతూ, ‘‘ఎందుకూ? వ్రాస్తూనే వున్నాగా యెట్లాగూ. యెవరి పేరు మీద వ్రాస్తే మాత్రం యేవిటి నష్టం? నా పేరు కింద వ్రాస్తే వొరిగేదేవిఁటి?’’ అన్నాడు.

‘‘అంటే మీరు సినిమా మాటలూ,



పాటలూ, అన్నీ, మొదట్నుంచీ చివరివరకూ మీరే వ్రాస్తారన్న మాట. యెవరో వ్రాసిందానికి అక్కడక్కడ మెరుగు దిద్దడంగూడా కాదన్నమాట?"

"స్క్రిప్టుగాని, సినేరియోగానీ, మాటలుగానీ, పాటలుగానీ, ఆ బాధితుల సహాయార్థం, ఈ బాధితుల సహాయార్థం వేసే నాటకాలుగానీ- నేను మాటలూ పాటలూ వ్రాసిన సినీమా వొకటి మొన్నీ మధ్యనే శతదినోత్సవం చేసుకుంది."

నా ఆశ్చర్యమూ, ఆవేదనా, జిజ్ఞాసా చూచి ముసి ముసి నవ్వులు నవ్వాడు విశ్వనాధంగారు.

చాలాసార్లడిగి చూశాను, విశ్వప్రయత్నం చేసి చూశానుగానీ ఆవేళమట్టుకు ఆయన్తో ఆ శత దినోత్సవం చేసుకుంటున్న చిత్రం పేరు మట్టుకు చెప్పించుకోలేకపోయాను. ఈ రోజుల్లో చలనచిత్రాలు శతదినోత్సవం చేసుకోవడంలో గొప్పేముంది; హాలు యజమాని హాలుకి డబ్బులిచ్చి వుత్సవాలు జరుపుకుంటున్నవి గూడా కద్దేకదా!

ఆవాళైతే చెప్పించుకోలేకపోయానుగాని, తర్వాత మా యిద్దరికీ బాగా పరిచయం యేర్పడింతర్వాత, నన్ను నమ్మవచ్చుననీ, నేనితరులకు చెప్పననీ ఆయనకు నమ్మకం కుదిరిన తర్వాత చెప్పాడు. చక్కని చిత్రం అది, శతదినోత్సవాలు జరుపుకున్న వాటిల్లోకల్లా బాగున్నదని జనం మెచ్చుకున్నదే అని. ఇంకా ఆయన మాటలూ, పాటలూ వ్రాసిన చిత్రాలున్నాయి కాని, అవేమంత విజయవంతమూ కాలేదు; మామూలు సరుకేగూడాను. అయితే ఆ చిత్రాలకి పెట్టుబడి పెట్టి, యిలాంటింలాంటి కథ, యీ విధంగా వుండాలి అని చెప్పిన ప్రొడ్యూసర్లు గూడా అంతంత మాత్రంవాళ్లే. కాని, విశ్వనాధంగారికి స్వాతంత్ర్యం యిచ్చి వ్రాయించుకున్నవి మాత్రం మంచివే, చెప్పుకోతగ్గవి గూడాను.

ఆయనదంతా చెబుతూంటే నా కాశ్చర్యమేసింది; అనుమానం వచ్చింది; ఈయన చెప్పేదంతా నిజమేనా అని గూడా ఆశ్చర్యపోయాను, అనుమానపడ్డాను మధ్యమధ్య. కానీ, నిజమే; ఆయన చెప్పిందంతా నిజమే, అక్షరాలా. నాకు పరిచయం ఏర్పడిం తర్వాత గూడా చూశాను. ప్రతిరోజు కష్టపడి, నెలల తెరబడి కూర్చుని, మాటలూ పాటలూ వ్రాసి యితరులకి ఆయన కీర్తి సంపాదించి పెట్టడం కళ్లారా చూశాను. దాంతో పాటు ఆయన నాలుగురాళ్లు, నాలుగురాళ్లేమిటి, బాగా సుఖంగానే జీవితం గడిపేందుకు సరిపడ సంపాయించుకుంటూండడం గూడా చూశాను. అయినా నాకదేమీ గొప్పనిపించలా.

*

అసలీ వ్యవహారమంతా యెలా ప్రారంభమైందనడిగాను తర్వాత చాల కాలానికొకనాడు.

"మొట్టమొదట్లో నా పేరుమీదే వ్రాశాను. రెండు సంవత్సరాలకి పైగానే తిరిగాను యీ స్టుడియోల చుట్టూ కాళ్లు బలపాలు కట్టేట్టు. యెలా వుందని అడిగిన నాధుడు గూడా లేకపోయాడు చివరికి. యింటికి ప్రయాణం గడదామనుకున్నాను. రైలు టికెట్టుకి గూడా డబ్బులేదు జేబులో. అప్పుడు ఒక సోదర రచయిత కన్పించాడు. 'వ్రాసి వ్రాసి నా చేతులు బలపాలు కట్టినై; వూరొదిలిపెట్టి, మనుషుల్నొదిలిపెట్టి యేళ్లు పూడినై. యింకిప్పుడేది వ్రాసినా, యింగ్లీషు సినీమాలు హిందీ సినిమాలు చూస్తే తప్పితే సన్నివేశాలు సృష్టించలేను. ఏ పాత్రతో మాట్లాడించాలన్నా గ్రంధస్తమైన తెలుగో, రోజా తారలు డైరెక్టర్లూ మాట్లాడే తెలుగో తప్పితే యింకేదీ రావడంలేదు. ఓపికలేదు. శక్తి లేదు. కాంట్రాక్టులు మాత్రం వున్నై. ఇంటికెళ్లేంజేస్తావు. కధలు రాస్తే కాండబ్బిచ్చే పత్రికల్లేవు. నాటకాలు రాస్తే, ఆడే వాళ్లకి పెట్టుబడి పెట్టాలి. ఎందుకొచ్చిన గొడవ. ఇక్కడే వుండు. యింత రాయి, నే సూచనలిస్తాను, డబ్బులిస్తాను. రాసిపెట్టు' అన్నాడు. వ్రాస్తున్నాను. ముందా సోదరుడికీ, తర్వాతింకో సోదరుడికీ"

"ఆ తర్వాతింకో సోదరుడికీ? అంతేగా? యెప్పుడో మాంధాతల నాడిబ్బందొచ్చిందని, యివాళ గూడా అదేపనా? మీ మాట వింటూంటే కోపం గూడా

వస్తోంది నాకు. ఇప్పుడుగూడా యింకా ఆ కక్కుర్తెందుకు?" అన్నాను కోపంగా.

ఈమాత్రం తెలియదా అన్నట్లు జాలిగా చూశాడు విశ్వనాథంగారు నా వంక. నాకు తెలుసులే నువ్వర్థం చేసుకోలేవని అన్నట్టు చూశాడు. "యెవరి పేరుతో వ్రాస్తేనేఁ, నా మాటలూ, పాటలూ విని జనం సంతోషిస్తున్నారు, చాలదూ! పేరంటావ్, నా కదంటే యెందుకనో మోజులేదు. కీర్తనేక రకాలు. నాకా కీర్తంటే యేవిఁ యిదిలేదు," అన్నాడు.

"అది కాదు. ఇంతకంటే పచ్చి అన్యాయవూఁ, మోసవూఁ యింకేఁవన్నా వుంటుందా? వల్లగాదు. మీరలా మాటునే వుండడానికి వీల్లేదు."

"అది కాదయ్య బాబు, నేను చెప్పేదిగూడా విను మరి. జనానికా, వ్రాసింది కావాలిగాని, అదెవరు వ్రాశారో అవసరంలేదు. నాకు సన్నిహితంగా వుండే స్నేహితులి కంటావా నేను ఫలానా ఫలానా చిత్రాలకి వ్రాశానని తెలవనే తెలుసు. చూస్తారు, వింటారు, ఆనందిస్తారు. డబ్బు యెలాగు బాగానే ముడ్తోంది నాకు. ఇంకిప్పుడు కాటికి కాళ్లు చాచుకున్నవాణ్ని నా పేరు కింద వ్రాస్తే యెంత, వ్రాయకపోతే యెంత! నువ్వంటున్నావే యేదో అన్యాయం జరిగిపోతోందని, జరగనీ. నాకు జరగాలిసిందేదో జరిగిపోయింది."

విశ్వనాథంగారి మాటలు వింటుంటే నవ్వొచ్చింది నాకు. ఆ పూటకా సంభాషణనక్కడ వదిలిపెట్టాను గాని, తర్వాత మానుకోలేదు. నేనూ, ఆయన స్నేహితులు మరి యిద్దరు ముగ్గురవూఁ కలిసి రోజూ ఆయన్ని కొరుక్కుతినడం ప్రారంభించాం; సొంతంగా కథా, సంభాషణలూ, పాటలూ వ్రాయమనీ, అవి తీసుకెళ్లి యేదో ఒక ప్రొడ్యూసర్ నంగీకరింపజేసే బాధ్యత మాదనీ, యిలాగే- చివరికెలాగైతేనేఁ వొప్పుకున్నాడు బ్రహ్మ ప్రళయం మీద.

"ఇదిగో అబ్బాయి, నాతో పట్టు బలవంతాన చేయిస్తున్నారీపని. మీరు చెప్పినట్టు నా పేరే పెడతాను. దైవవశాత్తది బాక్సాఫీస్‌లో ఫ్లాపై కూర్చుందా, మీ కందరికీ వొకటే భజన, రాంభజన!" అన్నాడు విశ్వనాథంగారు.

"యేం ఫర్వాలేదు" అన్నాన్నేను. అంటానికన్నానుగాని, ఆలోచించుకుంటే నాకు భయం వేసింది. ఈయన్తో వ్రాయించుకున్న సోదర రచయితలు గూడా మొట్టమొదట బాక్సాఫీస్ హిట్స్ వ్రాసినవారే; తర్వాత తర్వాత జ్యోతి ఆరిపోయింది. జనానికీ, జనం జీవితానికీ దూరఁవైఁపొయ్యారు. మరీయనా యిక్కడికి వచ్చేసి, యీ ప్రపంచంలో పడిపోయి, చాలా కాలవైఁపోయింది. మనిషి హుషారుగానే కన్పిస్తున్నాడుగాని, ఆరోగ్యం సరిగ్గా వున్నట్లు లేదు. గల్లంతు కాడుగదా? మొట్టమొదటిసారి తన పేరు తెరమీద లక్షలాదిజనం చూస్తారని అనుకుని తబ్బిబ్బు కాడుగదా? తల్లక్రిందవ్వడుగదా? న్యాయంగా ఆలోచిస్తే మనిషలాంటివాడు కాదు మరి. అయినా నాకు బాధగానే వుంది, ఆందోళన పడుతూనే వున్నాను ఏమౌతుందోనని.

*

రోజులు గడచినై. నాలో ఆందోళన యెక్కువైంది. విశ్వనాథంగారు వున్న కొలదీ పాలిపోతున్నాడు. పిచ్చివాడిలా కాఫీ హోటళ్లంట తిరుగుతున్నాడు. ఇదివరకు రోజుకిరవై కప్పులు తాగితే ఇప్పుడెనభై తాగుతున్నాడు. పొట్ట చెడిపోక తప్పదు; ఆరోగ్యం దెబ్బతినక తప్పదు అని అనుకుంటూనే వున్నాను. పెట్టి బేడా సర్దుకొని, వాళ్ల జిల్లా వెళ్లిపోయాడని తెలిసింది. వచ్చేటప్పుడు వ్రాతప్రతిని పూర్తి చేసుకొస్తానని మాత్రం హామి వదలి వెళ్లాడు.

నాలుగు నెల్ల తర్వాత తిరిగొచ్చాడు వ్రాతపని పూర్తి చేసుకుని.

నిజంగానే బావుంది. ఇంతకు పూర్వం అతను వ్రాసిన వాటన్నిటికంటే బాగా వుందని గూడా చెప్పొచ్చును. మాటిచ్చిన ప్రొడ్యూసర్ మాటమీద నిలబడ్డాడు. ప్రఖ్యాత తారలిద్దరు పోటీలు పడి వచ్చారు మేం నటిస్తామంటే మేం నటిస్తామని. చిత్రం తయారైంది. విడుదలైంది. మంచి చిత్రమని సమీక్ష చేశాను

నేను మా పత్రికలో. చూసిన వాళ్లంతా యీ చిత్రం తప్పక శతదినోత్సవం చేసుకుంటుందన్నారు. జనం ఎగబడింది.

అంతాబాగానే వుందికాని, విశ్వనాథంగారు దిమ్మెొచ్చి పడిపోయారు. ఇదివరకు నుంచీ వున్న గుండెజబ్బేనన్నాడు డాక్టరు; ఇంజక్షనిచ్చాడు. విశ్వనాథంగారు కోలుకున్నాడు.

''మాట,'' అన్నాడాయన, తలుపు దగ్గిరనే తచ్చాడుతుంటే, దగ్గిర కెళ్లాను.

''చూశారా, నేన్నదే నిజవ్వైంది. మీరు విజయం పొందుతారని నాకు మొదట్నుంచీ తెలుసు,'' అన్నాను.

''నిజంగానా?''

''నిజంగానేనండీ. మీరు వ్రాసినయ్యిదివరకెన్ని సార్లు బాక్సాఫీస్ హిట్స్ కాలేదు? ఈసారి గూడా ఔతుందని మీరెందుకనుకోలేకపోయారో అర్థం గావడం లేదు నాకు,'' అన్నాను. ఇదివరకాయన వ్రాసి పెట్టినందువల్ల పేర్లు సంపాయించుకున్న వాళ్లందరూ గుర్తుకొచ్చారు నాకప్పుడు. ఈయన బదులు వాళ్లు హాజరై వచ్చారు శతదినోత్సవాలకి. ఈయనకు రావలిసిన కరతాళధ్వనులూ, అభినందన పత్రాలూ, పూలమాలలూ, బహుమానాలూ స్వీకరించుకొచ్చారు. కనీసం యీసారైనా యీన వెళ్తాడు. చేసిన కృషికీ, చూపిన ప్రతిభకీ జేజేలు స్వయంగా స్వీకరిస్తాడు.

''ఇంతవరకూ మీ పేరు ఉపయోగించుకున్న వాళ్లంతా శతదినోత్సవాల నాడెలా ఆనందించారో యీసారి మీరే స్వయంగా అలాగే ఆనందిస్తారు సుమండీ,'' అన్నాను వుత్సాహంగా.

ఈ చెవి నించి ఆ చెవి వరకూ చిరునవ్వు నవ్వాడాయన.

''నిజవేఁ, వాళ్లప్పుడెంత ఆనందించారో సరిఘ్ఘా అంతే ఆనందిస్తాను నేనీసారి,'' అన్నాడు. అని పకపకా నవ్వాడు. నిజంగానే ఆ నవ్వాయన ట్రేడ్ మార్కే.

కానీ, ఆయన 'సరిఘ్ఘా అంతే' అన్నప్పుడు చేసిన వుచ్చారణ, ముడిచిన కనుబొమలు, నొక్కినొక్కు చూచి దిగ్భ్రాంతుణ్ణయ్యాన్నేను.


''సరిగ్గా అంతే కాదనుకోండి. వాళ్లంటె యెవరో వ్రాసిందానికి తామే కర్తలమని నిలబడ్డారు. ఇప్పుడంటే కర్తలూ, భర్తలూగూడా మీరేనాయే,'' అన్నాను తప్పు దిద్దుకుంటున్నట్టు.

''ఔనా మరి,'' అన్నాడాయన.

తర్వాత కుశల ప్రశ్నలు వేశాడు. నవ్వుతూ, పేలుతూ మాట్లాడాడు. నవ్వుతూనే సాగనంపాడు నన్ను వీధి గుమ్మం వరకూ.

''నేను గొప్పవాణ్ణన్న సంగతి మరిచిపోకండి రావుగారు?'' అన్నాడు నేను చేతులు జోడించి సెలవు తీసుకుంటూంటే. అని యీ చెవి నించి ఆ చెవి వరకూ నవ్వాడు బోళాగా. ఇతరులకలా నవ్వడం చేత గాదు. ఆ నవ్వాయనకి ట్రేడ్ మార్క్.


*అభ్యుదయ, జనవరి, 1956*



కవిత

# తెల్లజుట్టు గురించేనా...

కె. శివారెడ్డి



ముసలిజుట్టు
పాయలుపాయలుగా సాగిన ఏరులా
మంచుకొండ జుట్టుగా అవతారమెత్తి-
నాలుగు పీసులు ముఖమ్మీద
రెండు పీసులు నోట్లోకి-
తళతళల ముంగురులు- కంసాలి
నాజూగ్గా ప్రేమతో తయారుచేసిన
వెండితీగలు
మోగుతాయా?
ఆహా! బ్రహ్మాండంగా మోగుతాయి
బాబ్ డిలాన్ గిటార్ వాద్యపు తీగల్లా
తనువంతా పులకించి మోగుతాయి-
వెలుతురు చినుకులు రాలగా- నిరంతరం
ఒణికిపోతూ, బహుశా చలించిపోతూ
ముగ్ధమనోహరంగా మోగుతాయి-
రేపవళ్లను జల్లించి జల్లించి
లోకానికి తలంటు పోస్తాయి-
ఏముంది తెల్లజుట్టు
బాగా పండిన మనిషి లోపల ప్రపంచాల
బాహిరరూపం-
దీర్ఘంగా చూడండి
చూపు తిప్పకుండా
చూపులో చూపు గుచ్చి చూడండి
ఏవో, ఏవేవో- ప్రేమతో మోహంతో
లోన కాన గుచ్చుకుంటాయి
గుండెకిప్పుడే యవ్వనం వచ్చినట్టు
ప్రేమోన్మాద కుంభవృష్టి-
తడవండి, పూర్తిగా తడవండి
వేలు ముంచటం మాని- శరీరంగా
శ్వేతాగ్నిలో దూకండి
పులకించి పునర్జన్మ పొందండి
విరాగులు రాగులై
జీవన్ముక్తి పొందే మార్గం కనుక్కుంటారు

శివుడి నెత్తిమీంచి జారుతున్న
నిర్మల గంగాప్రవాహాల-
చిందరవందరల జుట్టు- వెండిజుట్టు

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



**HEALTH INSURANCE FOR IT COMPANIES**

**BUSINESS INSURANCE**

**VISITORS INSURANCE**



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

4

# ఏకో......కొన్ని సత్తెసన్నాయిలు

మంచుపల్లకీ




ఆ చిరంజీవిగారేం మాటాడ్డంలేదని తెగ రెచ్చిపోతున్నాడా స్టిల్ ప్రసాదు.

అలా కొన్ని క్షణాలు జరిగేక ఆ స్టిల్లోడ్నో తోపు తోసి, "సీనంతా ఈ ఒక్కషాటు మీద ఉందట. నేనిక్కడ సపరేటుగా కూర్చుని రిహార్సలు చేసు కుంటుంటే నువ్వేంట్రా కాకిగోల?... బయటికి పో అర్జంటుగా," అంటా నా వేపు చూస్తే..."షాట్ రెడీ సార్" అన్నాను.

*

రాజేంద్రప్రసాద్ కాంబినేషన్లో సీన్లు ఆఫీసులోనే అనుకున్నాం. అందులో ఒక సీను వైజాగ్ సత్యానంద్ ద్వారా పరిచయమైన మల్లిఖార్జునరావు. దొంగ ప్రొడ్యూసర్ సీన్లు పరమానందం అనే ఒంగోలు స్టేజ్ ఆర్టిస్టూ ప్రొడ్యూసర్గారు రికమెండ్ చేసిన సరదా బ్రహ్మానందంతో రాజేంద్రప్రసాద్ కాల్ సీన్లూ చీటింగదీ చేసి తీసేశాం.

ఆ సాయంత్రం ఆఫీసుకొచ్చిన నేను, "టైటిల్స్ ఒక రకంగా అనుకుంటున్నాను. వాటికోసం కెమెరా మాత్రం తీసుకుని హైదరాబాదు వెళ్లాలి," అన్నాను.

"సినిమా అయిపోయిందన్న ఆనందంలో మేముంటే మళ్లీ ఇదేంటయ్యా?" అన్నారు సత్యం గారు.

"ఆర్టిస్టులు అక్కర్లేదండీ కెమెరా ఇస్తే చాలు," అనేసి హరి అనుమోలుతో హైదరాబాదెళ్లిన నేను ఆ టైటిల్స్ తీస్తుంటే, "అంకుల్! డాడీ ఏదో పత్రికాఫీసు కెళ్తున్నానని చెప్పమన్నారు," అంటూ చంద్ర కొడుకొస్తే ఆడి భుజమ్మీద చెయ్యేసిన నేను, "ఒరే చిన్నీ! నీతో పాటు నలుగురు కుర్రోళ్లని తీసుకొచ్చి ఆ గోడమీద కూర్చోబెట్టరా," అంటూ లైట్లూ అవీ లేకుండా సినిమాలో చిట్టచివరి సీన్ తీసేశాక తిరుగు ప్రయాణం కడుతుంటే, ఆయనకేదో పనుండి మద్రాసు బయల్దేరిన మండవ గోపాలక్రిష్ణ మాతో జాయినయ్యి, "మరైతే ఇక్కడ మూగమనసులు బిల్డింగ్లో తియ్యాల్సిన మేఘమా దేహమా పాట మీ మెడ్రాసులో తీసేశావా?" అన్నారు.

"ఔను. మీరు మా ఎడిటింగ్ రూమ్కొస్తే చూపిస్తాను," అన్నాను

వచ్చి చూసినాయన, "ఆ మూగమనసులు బిల్డింగ్లో తీసుంటే మట్టుకి చాలా బాగుండేది!" అనుకుంటా మెట్లు దిగెళ్లిపోయేరు.

*

ప్రసాదు స్టూడియోలో డబ్బింగ్ మొదలైంది. డబ్బింగ్ ఆర్టిస్ట్ దుర్గగారు సుహాసినికి డబ్బింగ్ చెపు

తుందిగానీ, నేననుకున్న ఆ ఫీల్ రావటంలేదు. సత్యంగారి దగ్గర కెళ్లి, "ఆ దుర్గ మంచి ఆర్టిస్టేగానీ ఆవిడ వాయిస్ మేచ్ అవ్వడంలేదు మారుద్దాం," అన్నాను.

"మరెవరు బాగుంటారంటావ్?"

"సరిత."

"అమ్మో! రెమ్యూనరేషన్ పదివేలనుకుంటా నయ్యా," అంటానే వెళ్లి ఆవిడ్ని మాటాడొచ్చేరు.

ఆ మర్నాడొచ్చిన సరిత సినిమాలో గీత కారెక్టర్‌కి ప్రాణం పోసేశాక వాయిస్ మిక్సర్ దగ్గరకొచ్చి, "డైరెక్టరెవరూ?" అంది.

"నేనేనండీ," అంటే షాకయిపోతా నన్ను చూసి, "ఇంత చిన్న కుర్రోడు ఈ సినిమాకి డైరెక్టరా అను కుంటూ ఆ షాకులోనే కదుల్తున్న అంబాసిడర్ కారెక్కెళ్లిపోయింది.

మధ్యాహ్నానించొచ్చిన అన్నపూర్ణ, "ఇదిగో అబ్బాయ్ నీతో మాటాడాలి," అంది.

"ఏంటీ?" అన్నాను.

"ఎంత మర్చిపోదామన్నా కుదరడంలేదు నీ దయ కేరెక్టర్ని. అంత బాగా ఎలా రాయగలిగేవ్? అసలా మహల్లో కోకిల నవల నువ్వే రాశావా గోస్ట్ రైటరెవడన్నా వెనకాలున్నాడా? గుర్తుపెట్టుకో రేపు సినిమాగానీ తీస్తే నేనే వేస్తానా వేషం అంటుంటే సౌండ్ అసిస్టెంట్ కణ్ణన్ మైక్ ఎడ్జెస్ట్ చేసేకా, సీనియర్ రికార్డిస్ట్ రాజన్ సౌండ్ లెవల్ కోసం ఏదైనా డైలాగ్ చెప్పమంటున్నారు.

చక్కని సౌండ్ క్వాలిటీ. థాంక్స్ చెప్పడానికి ఆఖరిరోజు వాళ్లిద్దరి ముందు నిలబడితే, "సౌండ్‌మీద నీకీ ఇంట్రస్టు జీవితకాలం ఉండాలి," అంటా ఆశీర్వ దించేరా సీనియర్ టెక్నీషియన్స్.

*

ఫుల్‌గా షేపయిన సినిమా రీరికార్డింగ్ జెమినీ స్టూడియోలో.

నాకిష్టమైన ఇళయరాజా చాలా బిజీ అవడంతో ఈ సినిమాకిలా కానిచ్చేద్దాం అనేసి పెట్టుకున్న రాజన్ నాగేంద్ర ఆరార్ పని మొదలెట్టేరు.

తెరమీద రీలు చూశాక మ్యూజిక్ పీసెస్ కంపోజ్ చేసేసుకుని వాటిని పిక్చర్‌తో సింక్ చెయ్యాలిగాబట్టి సౌండ్ అసిస్టెంట్‌ని పిల్చి పిక్చర్‌మీద ఎక్కడెక్కడ మార్కులెయ్యాలో చెపుతున్నారు నాగేంద్రగారు.

వైట్ మార్కర్‌తో రీలుమీదున్న ఫ్రేమ్‌లమీద మ్యూజిక్ కండక్టర్ సైన్ చేసే వన్ టు మార్కు లెయ్యడం ఒక విద్య. కోటేశ్వరరావుగారి దగ్గర అసిస్టెంటుగా పనిచేస్తున్న ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి తమ్ముడు ఎస్పీ జగదీష్‌కి బాగా తెల్సది.

నాగేంద్రగారు చెప్పిన మార్కులన్నీ నోట్ చేసు కున్న జగదీష్ థియేటర్ పైనున్న ప్రొజెక్టర్ రూమ్ వేపెళ్తుంటే వెనకాలే వస్తున్న నన్ను చూసి, "నువ్వెందుకురా?" అన్నాడు.

"నీకు విద్య నేర్పడానికిలే."

నవ్వేశాడా జగదీషు.

"అదిగాదురా జగదీషూ! ఎక్కడా గ్యాపివ్వడం కుండా రీలంతా ఫిలప్ చేసేస్తున్నారు మ్యూజిక్కు. అక్కడక్కడా చిన్న చిన్న గేప్‌లుంటే వైబ్రోఫోన్‌కి మైక్ పెట్టించేసుకుని టేక్ జరుగుతున్నపుడు నింపేస్తున్నాడా నాగేంద్రగారు," అన్నాను.

నవ్విన జగదీషు, "మరి చెప్పలేకపోయావా వాళ్లకీ?" అన్నాడు.

"చెప్పాను."





"ఏం జెప్పేవ్?"

"ప్రతి రీల్లోనూ నేననుకున్న ఐడియాలు కొన్ని చెప్పాను. మధ్య మధ్యలో సైలెన్స్ ఎక్కువుండాలి మైకేల్ ఏంజిలో ఏంటోనియానీ సినిమాలు చూడండి అన్నాను. అవి ఫారిన్ సినిమాల్లే అన్నారు. ఇళయరాజా అలాగే చేస్తారు అంటే అతను మా దగ్గర కూడా పని చేసెళ్లాడు అంటూ వాళ్ల పనాళ్లు చేసుకుంటూ పోతున్నారు."

నేను చెప్పిందంతా విన్న జగదీషు నా భుజమ్మీద చెయ్యేసి, "వాళ్లో పద్ధతి మనుషులు. చాలా ఫెర్ఫెక్ష నిస్టులు. పెట్టుకునే ముందు ఆలోచించుకోవాల్రా," అన్నాడు.

ఆలోచిస్తుంటే మళ్లీ నన్ను కుదిపి, "అందులోకీ నీకిది ఫస్ట్ ఫిల్మ్... వాళ్లకో బచ్చాగాళ్లా ఆనతన్నావ్ మరి," అంటా తన పనిలో పడిపోయేడా జగదీషు.

ఆలోచించిన నేను సరే వాళ్లిచ్చేది ఇవ్వనీ. ఫైనల్ మిక్సింగపుడు అక్కర్లేదనుకున్న బిట్లు సౌండ్ ఇంజనీరుకి చెప్పి క్లోజ్ చేయిద్దారనుకుంటా కిందికి దిగేను.

పొద్దుట టిఫిన్ బ్రేకు. బయట సిగరెట్ కాలుస్తా పచార్లు చేస్తున్న కోటేశ్వరరావుగారితోపాటు నడుస్తున్న రాజన్‌గారు, "చాలా మనం అనుకున్నట్టు జరగవు కోటేశ్వరరావు సార్" అంటుంటే వింటున్న నేను, 'ఔను కరక్ట్,' అనుకున్నాను.

"ఆ సుహాసిని తనకి గుండెజబ్బు, తొందర్లో పోతానన్న సీన్లో వందవీణలు పెట్టి రేవతిరాగంలో మ్యూజిక్ చేస్తే బాగుంటుందనిపించింది. కానీ వంద వీణలెక్కడ దొరుకుతాయి? వాయించే వాళ్లెక్కడు న్నారు?... కొన్ని కొన్ని మన ఊహల్తోనే ఉండిపోవా లేమో సార్," అంటుంటే వింటున్న నాకు, 'నిజంగా ఆ సుహాసిని సీన్లో అలాంటి మ్యూజిక్కొస్తే చాలా బాగుంటుంది. నిజమే, జగదీషన్నట్టు వాళ్లో పద్ధతి మనుషులు,' అనుకుంటా వెళ్లిపోయేను.

నిన్న రాత్రితో ఆరార్ అయిపోయింది.

ఆవేళ్టినించీ ఫైనల్స్ మిక్స్ అవ్వడంతో పొద్దుటే వచ్చేసిన నాకు చాలా సందడితో నిండిపోయి కనిపించిందా జెమినీ స్టూడియో. ఒక ఫ్లోర్లో శివాజీ గణేశన్ సినిమా షూటింగట, ఈపక్క ఫ్లోర్లో కమల్ హాసన్‌ది. అటూ ఇటూ తిరుగుతున్న జనాల్తో సందడే సందడి. ఎవరితోనో మాటాడ్తా వెళ్లిపోతున్న కన్నడం ఎడిటర్ భక్తగార్నే చూస్తుంటే ఈ పక్కనించి కార్లో వెళ్లిపోతున్న చారుహాసన్ కనిపించేటప్పటికి అదో రకంగా అయ్యింది మనసు. రేపీయన సినిమా చూసి పెట్టే హాట్ డిస్కషన్ ఏ వైపులో వుంటదో అనుకుం టుండగా రికార్డింగ్ థియేటర్ మెయిన్ ఎంట్రీ ముందా అంబాసిడర్ కారాగింది. అందులోంచి దిగిన రాజన్-నాగేంద్రలు థియేటర్ కన్సోల్‌రూమ్‌లో కెళు తున్నారు.

ఎస్పీ జగదీష్ దగ్గరికి పరిగెట్టిన నేను, "ఆళ్లెందు కొచ్చేర్రా? కోటేశ్వరావుగారితో ఏదన్నా మాటాడెళ్ల డానికా?" అన్నాను.

"కాదు," అన్నాడు.

"మరి?"

"నిన్నటిదాకా వాళ్లు చేసిన మ్యూజిక్‌లేవీ నువ్వు కట్ చెయ్యకుండా చూసుకోడానికి మిక్సింగ్‌లో కూర్చుంటారిపుడు."

అంతే... ఆ ముక్క విన్న నేను నెత్తీ నోరూ బాదేసుకున్నాను.

*

మూడురోజులపాటు ఫైనల్ మిక్సింగ్ జరిగేక డెవలపింగ్ చెయ్యడానికి ఏ.వీ.ఎమ్ బ్లాకండ్ వైట్ లాబ్‌కెళ్లినియ్యి సౌండ్ ట్రాక్స్.

మా గురువుగారైన కె. విశ్వనాధ్‌గారి మేనల్లుడు చంద్రశేఖర్ నా దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నాడీ సినిమాకి.

మాంచి పనిలో వున్న ఎడిటర్ అనిల్ ముందు కూర్చున్నా. శేఖర్, "ఇందాక మీ అసిస్టెంట్ భాషాతో సౌండ్ నైన్టీన్ అండాఫ్ ఫ్రేమ్స్ డిఫరెన్స్‌తో పెట్టేవా అంటున్నారేంటి?" అన్నాడు.

"రేపొద్దుట ధియేటర్లో ఆడే సినిమాలో కనిపించే యాక్టర్లు కరెక్ట్ సింక్‌లో మాటాడాలంటే సౌండ్ నెగిటివ్‌కి నైన్టీన్ అండాఫ్ ఫ్రేమ్స్ తర్వాతొచ్చేలా సింక్ చెయ్యాల్లేగాని ముందు నువ్వు బయటికెళ్లు రీల్సు కేబ్‌లో ఇవ్వాలి మేం," అన్నాడు.

"ఇదొక్కటీ చెప్పెయ్యండెళ్లిపోతాను. ఎందుకు పిక్చర్‌కంత దూరంగా పెట్టాలి సౌండు?"

సీరియస్‌గా తలెత్తి ఆ చంద్రశేఖర్ని చూసిన అనిల్, "నీకు సైన్స్ కాస్త తెలిస్తే చెప్పు... ఈ ప్రపంచం లో కాంతి ముందొస్తుందా? శబ్దం ముందొస్తుందా?"

"కాంతి"

"కదా?... మాటాడే ఆర్టిస్టుగానీ వచ్చే మ్యూజిక్ గానీ కరక్ట్ సింక్‌లో రావాలంటే పిక్చర్‌కంటే పందొమ్మిదిన్నర ఫ్రేములు దూరంగా పెట్టాలి సౌండ్‌ని. అర్థమయిందిగదా నువ్వింకెళ్లు."

*

ఆరోజు పొద్దుట ప్రసాద్ ఫిల్మ్ లేబరేటరీస్ నించి మా మంచుపల్లకి ఫస్ట్ కాపీ బయటికొస్తే ప్రసాదరావు గారి కార్లో దాన్నేసుకుని ఆఫీసుకి తీసుకొచ్చేరు సత్యంగారు.

డ్రైవర్ హనుమంతరావు డిక్కీలోంచి బయటికి లేస్తున్న ఆ ఫిలింబాక్స్‌ని చూస్తున్న నిర్మాత ప్రసాదరావు గారు, "ఇన్నాళ్ల మన శ్రమకి ఫలితం ఇదన్న మాట," అన్నారు.

"సాయంత్రం మేనా ధియేటర్లో ఫస్ట్ ప్రొజక్షన్. అందరికంటే ముందు క్రాంతికుమార్‌గార్నీ చారు హాసన్ సార్నీ పిలవాలి," అని సత్యంగారంటున్న మాటలు నాకు బాగా వినబడ్తున్నాయి.

ఫస్ట్ కాపీ ఎప్పుడు చూసేద్దామా... ఇన్నాళ్ల మా శ్రమకి ఫలితాన్నెప్పుడనుభవిద్దామా అని చూస్తున్న నా గుండెలో బండరాళ్లు పడ్డాయి.

చాలామంది జనంతో హాలు నిండేక, చిట్టచివర్లో కారు దిగిన చారుహాసన్‌గార్ని మర్యాదగా తీసుకెళ్లి ఆయన కోసం ఉంచిన వెనకాల సీట్లో కూర్చోబెడ్తున్నారు సత్యంగారు.

మధ్యలో ఉన్న ఒక మూల సీట్లో కూర్చున్న నేను అక్కడ్నించే చూస్తున్నాను.

లైట్లారిపోయాక సినిమా మొదలైంది.

ఒరిజినల్ సినిమాలోలా కాకుండా ఇంకోలాగా నేను తీసిన టైటిల్స్ అయ్యాయి. తర్వాత సీన్లూ, పాటలు ఇంటర్వెల్లయ్యేప్పటికి లైట్లు వెలిగినియ్యి.

చీకట్లో కూర్చున్న నా చూపులు కుర్చీలోంచి లేచి చాలా సీరియస్‌గా ధియేటర్ బయటికొచ్చి సిగరెట్ కాల్చి, మళ్లీ లోపలికొస్తున్న ఆ చారుహాసన్‌గార్నే ఫాలో అవుతున్నాయి.

## నాకొక పూమాల తేవాలి నువ్వు... అది ఎందుకో



సినిమా అయిపోయేక లేచిన జనాల మధ్య లోంచి నా దగ్గరకొచ్చిన సత్యంగారు, "చారుహాసన్ సార్‌కి కనపడోసారి," అన్నారు.

వెళ్లడానికదోలాగున్న నా జబ్బుమీద చెయ్యేసి తీసుకెళ్లి ఆయన ముందర నిలబెడితే నమస్కారం పెట్టేను.

తిరిగాయన నమస్కారం పెట్టేరోలేదో కనపడలేదా చీకట్లో. సిగరెట్ కాల్చడం అయ్యేక కనీసం వెళుతున్నానని కూడా చెప్పకుండా కారెక్కెళ్లిపోయారు.

ముందే ప్రిపేరయిపోయున్నానేమో అంతగా ఫీలవలేదు.

ఒక భాషలో వచ్చిన ఒక సినిమాని వేరే భాషల్లో తీసి జనాన్ని ఒప్పించలేం. 'ఒరిజనల్ అంత బాగా లేదిది,' అనేస్తారు. పైగా ఫస్టాఫ్‌లో చాలా మార్పులు చేసి తీసిన ఈ సినిమా దీని ఒరిజనల్ వెర్షన్ స్క్రిప్టుని ఇన్వాల్వయి చేసిన చారుహాసన్‌గారికెందుకు నచ్చుతుందీ? అందుకే ఏం మాట్లాడకుండా వెళ్లిపోయారా చీకట్లో.

ఆలోచిస్తా మా గాడ్రేజ్ ఇనప మంచమ్మీద దొర్లుతున్న నాకు రీమేక్స్ చెయ్యడంలో మాష్టరైన నా మొదటి గురువు విక్టరీ మధుసూదనరావు గుర్తుకొచ్చేరు.

లక్ష్మీ కాలనీలో ఉన్న మూవీ పేరడైజ్ థియేటర్లో మర్నాడు సాయంత్రం షో వుందని తెల్సినా వెళ్లలేదు.

"రానంటావేంటీ? ఈ సినిమా ఒరిజినల్ వెర్షన్‌కి పనిచేసిన తమిళ్ టీమంతా వస్తుందీ షోకి," అన్నారు సత్యంగారు.

"మేమంతా వెళ్లి సుఖమేంటీ? డైరెక్టర్‌వి నువ్వు అటెండవ్వాలి గదయ్యా," అన్నారు ప్రసాదరావుగారు.

ఆఖరి నిమిషందాకా అలాగుండిపోయిన నేను, మరి బయల్దేరెళ్లేనాయన కార్లో.

ఆ ప్రివ్యూ థియేటర్ ముందు నిలబడ్డ నేను అపుడే ఆగిన ఆ కార్లోంచి దిగిన ఆ ఇద్దర్నీ చూసేకా లబక్ లబక్‌మంటా కొట్టుకున్నాయి నా గుండెలు. వాళ్లిద్దరూ ఒరిజినల్ వెర్షన్ డైరెక్టర్లయిన రాబర్ట్, రాజశేఖరన్. సినిమాటోగ్రాఫర్లు కూడా వాళ్లే.

ఆ తర్వాత హీరోయిన్ సుహాసినీ, వాళ్ల పిన్ని వాణీగణపతి వచ్చేరు. ఇంకా రకరకాల జనాలు. అంతా అరవోళ్లే. లాస్ట్‌లో చారుహాసన్‌గారు కూడా దిగేరు.

షో అయ్యేక వెక్కివెక్కి ఏడుస్తున్న వాణీగణపతిని ఓదారుస్తా బయటికి తీసుకొస్తున్న సుహాసిని నన్ను పరిచయం చేసిందావిడకి.

కొంచెం నార్మల్ కండిషన్‌కొచ్చిన వాణీగణపతిగారు నావేపు చూస్తా, "గీతా అని అరుస్తా చాలా గొప్పగా చేశాడు చిరంజీవి. మళ్లీ ఈ సుహాసినీ, చిరంజీవి హాయిగా పెళ్లి చేసుకునే సీన్ తీసి చూడ్డానికి నన్ను పిలు. అప్పటిదాకా నాకు మనశ్శాంతి ఉండదు," అంటా కారెక్కిందావిడ.


వాళ్లని సాగనంపి వెనక్కొస్తున్న నాకు ఆ చీకట్లో ఒక మూల నిలబడి వెక్కి వెక్కి ఏడుస్తున్న ఎస్పీ బాలుగారి ఆఖరి చెల్లెలు వసంత కనిపించింది.

కళ్లనీళ్లతో చీకట్లోకి చూస్తున్న ఆ అమ్మాయి, "గీతా అని అరుస్తా చాలా గొప్పగా చేశాడు చిరంజీవి" అంటుంది.

*

ఆఫీసుకొచ్చేక, "గుడ్‌న్యూసయ్యా. మన సినిమా చారుహాసన్ ఎంటర్‌ప్రైజెస్ అన్న పేరుతో నెల్లూరు రైట్స్ కొనేశారాయన," అన్నారు సత్యంగారు.

అదిరిపోయిన నేను, "అయితే చారుహాసన్ గారికి నచ్చిందాండీ?" అన్నాను.



"నచ్చిందిగాబట్టే ప్రొజక్షనేసుకుని వాళ్ల మనుషులందర్నీ పిల్చుకున్నారు."

"ఔనా సత్యంగారూ!!!" అంటుంటే వచ్చిన ప్రసాదరావుగారు, "టైటిల్స్‌లో భవానీ పేరు పుష్యమి అని నేను చెప్పినట్టే రాయించేవయ్యా," అన్నారు.

*

సురేష్ మహల్ ప్రివ్యూ థియేటర్లో సినిమా చూసిన మా గురువు విశ్వనాథ్‌గారు మెచ్చుకోడం జన్మలో నేను మర్చిపోలేని ఇన్సిడెంటు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో 'గీతా' అంటా అరిచి చేసిన చిరంజీవి పర్ఫార్మెన్స్ చాలా నచ్చిందంటాయనకి.

మొన్న విశ్వనాథ్‌గారు చూస్తున్నపుడు క్లైమాక్స్ జరుగుతున్నపుడొచ్చిన రామానాయుడుగారు ప్రొజక్టర్ రూమ్‌లోంచి చూసింతర్వాత ఆ మర్నాడు షో వేయించుకు చూసి విజయ సురేష్ పిక్చర్స్ పేర్న తీసుకున్నట్టు తెల్సింది.

ఒక అర్ధరాత్రెప్పుడో ఎమ్మెమ్ థియేటర్లో ప్రొజక్షనేయించుకు చూసిన బాలూగారు చాలాబాగుందని ముఖ్యంగా క్లైమాక్స్‌లో 'గీతా' అనేడుస్తూ చిరంజీవి చేసిన సీను మర్చిపోలేనన్నారంట.

కె.ఎస్. రామారావుగారి ద్వారా సినిమా చూసిన లక్ష్మీ ఫిలింస్ లింగమూర్తిగారు ఈ సినిమా రిలీజ్ చెయ్యడానికి ఒప్పుకున్నాక నవంబరు 19 ఉదయం ఆటతో విడుదల అన్న ఎనౌన్స్‌మెంట్ ఇచ్చేసేరు.

*

ఇంతకుముందు ఏడిద నాగేశ్వర్రావుగారు తీసిన సినిమాలన్నింటికీ రిలీజలపుడు వాళ్లబ్బాయిల్తో కారులో వెళ్లి చూసేవాణ్ని. ముఖ్యంగా *శంకరాభరణం* సూపర్ హిట్టవ్వడంవల్ల పండగే పండగ మాకు.

నేను డైరెక్ట్ చేసిన ఫస్ట్ ఫిల్మ్ రిలీజ్‌కి విజయవాడ వెళ్తాను కానీ ఇప్పుడాళ్లెవరూ ఉండరు ఎలాగా? అనుకుంటుండగా రాత్రికి లేబ్‌లోంచొస్తున్న శైలజ థియేటర్ ప్రింటు ప్రొడ్యూసర్‌గారి కార్లో విజయవాడ తీసుకెళ్లమన్నారు నన్ను.

రాత్రంతా ప్రయాణం. ప్రొద్దుటే రిలీజు. నిద్రెందుకు పడ్తుంది?

ఉదయం ఏడు దాటుతూంది. మంగళగిరి ఊరు రాబోతూంది.

కాసేపట్లో ఆ సినిమా రీళ్లు విజయవాడ శైలజ థియేటర్ ప్రొజక్టర్ లో త్రెడింగ్ చేసి, రన్ చెయ్యడం మొదలెడతారు.

ఎలా చూస్తారో జనం?

ఏమంటారో జనం?

సినిమా అంతా ఎలా చూసినా క్లైమాక్సులో ముఖ్యంగా 'గీతా' అంటా చిరంజీవి ఏడుస్తూ అరిచే సీను చాలు సినిమాకి... చాలు చాలు... ఔనౌను.

కారు ఇంజన్లోంచేదో సౌండు.

చూస్తే, పెద్ద చప్పుడుతో ఆగిపోయిందది.

దిగెళ్లి బోనెట్ పైకెత్తి చూస్తున్న డ్రైవరు హనుమంతరావుతోపాటెళ్లి, "ఏవయిందీ?" అన్నాను.

"ఊళ్లోకెళ్లి మెకానిక్‌ని తీసుకొస్తాను," అంటా ట్రక్కులో ఏదో తీసుకెళ్తున్న ఆ పెర్గ్యుసన్ ట్రాక్టరాపి ఆ మంగళగిరి ఊళ్లోకి బయల్దేరాడా హనుమంతరావు.

*

తొమ్మిదింటికి పడాల్సిన షో, ప్రింటు లేటుగా రావడంతో పదిన్నరకి పడింది.

ఆ చీకటిహాల్లో మొదలైన మంచుపల్లకీ సినిమా ఏ కేకలూ వెయ్యకుండా చూస్తున్నారు జనం.

ఇంటర్వెల్లయింది.

సైలెంట్‌గా బయటికొచ్చిన ప్రేక్షక జనం టీలు తాగుతా సిగరెట్లు కాలుస్తుంటే భూమీ్మదకి దిగిన మేఘంలాగా ఆ పొగ.

చాలా పాజిటివ్‌గా మాట్లాడుకుంటున్న జనాలు బెల్ మోగేటప్పటికి లోపలికెళ్లడం మొదలెట్టేరు.

వాళ్ల మధ్యలో కూర్చుని మొదలైన ఆ సెకెండాఫ్ చూస్తున్న నేను రాబోయే క్లైమాక్స్‌కోసం చాలా ఆత్రంగా ఎదురుచూస్తున్నాను.

అనుకున్న కాసేపటికొచ్చేసిన ఆ క్లైమాక్స్ చూస్తున్న జనం, 'గీతా' అంటూ చిరంజీవి ఏడుస్తూ అరుస్తుంటే రివర్సైపోయిన జనం, తిరిగి గీతా అంటా అరుస్తున్నారు.

నలుగుర్ని చావగొట్టే చిరంజీవి అలా ఏడ్వడ



# మనిషే మణిదీపం
# మనసే నవనీతం



సత్యసుందర్

మేంటీ? గిలగిలా కొట్టుకుంటా ఆ గోడ కర్టెన్ గొళ్లాలు తెంపడమేంటీ?

జరుగుతున్న డ్రామా చూడ్డం మానేసిన జనాల్లో భయంకరమైన కేకలూ అరుపులూ.

ఒకటే గందరగోళం.

షో అయ్యి లైట్లు వెలిగేక హాల్లోంచొస్తున్న కుర్రకారు పిచ్చి పిచ్చి కామెంట్లన్నీ చేస్తున్నారు.

మేట్నీ టైముకి క్లైమాక్సు బాగోలేదన్న టాక్ వచ్చేసింది. ప్రతి థియేటర్లోనూ 'గీతా' అని అరిచే చిరంజీవి షాట్ తీసేసేరు.

*

మద్రాసులో మహామహులు మెచ్చుకున్న ఆ మంచుపల్లకీ సినిమా ఆ విజయవాడ శైలజ థియేటర్లో ఏభై రోజులాడిందిగానీ డైరెక్షన్ చెయ్యడానికి మళ్లీ నాకు ఇంకో సినిమా వచ్చే సూచన్లు కనపడ్డంలేదు. ఆ సత్యంగారు చూస్తే ప్రతీ నెలా ఇచ్చే ఆరువందల ఏభై రూపాయలూ ఇంకివ్వడం ఆపేశారు.

నేను పనిచేసిన గురువుల్తో పాటు నేను పూజించే బిమల్‌రాయ్, రిధ్విక్‌కుమార్ ఘటక్, అకిరా కురసోవా, స్టాన్లీ కూబ్రిక్, ఓజూ, జోల్టన్‌ఫాబ్రిలాంటి గొప్ప గొప్ప దర్శకులు గుర్తుకొస్తున్నారు. ఫిల్మ్ డైరెక్షనంటే మాటలా... అసలెందుకు దిగేనీ రంగంలోకి? ఎంత తప్పు చేసేనూ?

సరే దిగేశానుగాబట్టి మరింక చేసేదేంలేదు. మళ్లీ మా భారతీరాజాగారి దగ్గర అసిస్టెంటుగా చేరి చాలా చేసి, చాలా చూసి, చాలా చదివి మా గొప్ప స్క్రిప్టు రాసుకుని తీసిన సినిమాతో తొక్కేసిన మా ఇంటి వాకిట్లో ఆ అందమైన పండగ ముగ్గుని మళ్లీ సరిదిద్దుకోవాలి అనుకుంటుండగా-


ఆవేళ, ఏడిద నాగేశ్వరరావుగారింటి దగ్గర్నించి సినిమా చెయ్యాలి, కథేమన్నా పట్టుకురమ్మని కబురొచ్చింది.

మా చిన్ని గాడ్రెజ్ మంచంకింద పడున్న పుస్తకాల్లో దుమ్ము పట్టేసున్న ఆ 'మహల్లో కోకిల' నవల తీసుకునిమరీ బయల్దేరేనా నాగేశ్వరరావు గారింటికి.

కవిత

# ప్రవాసి

చిన్నకోట రవిశంకర్



బొడ్డు తెగి చాలాకాలమయింది
ఒడ్డు మారి కూడా దశాబ్దాలు దాటింది
అయినా అమ్మ నేలమీద బెంగ మాత్రం
అణువంతయినా తగ్గదు.

ఆదరించిన నేల అన్నీ ఇచ్చింది
బ్రతుకు ఫలాలు అందుకోవటానికి
పరుగెత్తటం నేర్పింది
కాని, తప్పటడుగులు వేసిన నేలే
ఎప్పటికీ తలపుల్లో నిలుస్తుంది.

ఈ నేలే కాదు,
ఇక్కడి ఆకాశం కూడా
అపరిచితంగా తోస్తుంది.
ఉదయించే సూర్యచంద్రులు
వాడిన వస్తువుల్లా కనిపిస్తారు.

ఎక్కడెక్కడికో వెళతాము
రెక్కలొచ్చిన కలలా ఎగురుతాము
కాని, కనులు మూసుకున్నప్పుడు
చిన్నప్పటి నేస్తం ముఖమే
కలలో పలకరిస్తుంది.

ఏదో ఒకనాటికి
నేనూ ఈ నేల కిందే నిదురిస్తాను
అనంత శయనంలో కూడా బహుశా
అక్కడ మట్టివాసనలే
విడవకుండా నన్ను వెంటాడతాయి.

శ్రీ అట్లూరి & జలపతి

# చప్పటి ఆరంభం

2020లో కోవిడ్ మహమ్మారి మొదలైంది. వరుసగా మూడో ఏడాది కూడా కోవిడ్‌తోనే అందరూ సతమత మవుతున్నారు. తెలుగు సినిమారంగం మూడేళ్లుగా ఇబ్బంది పడుతునే ఉంది. గతేడాది మొదటి మూడు నెలలు, చివర్లో మూడు నెలలు మాత్రమే సినిమాల విడుదలకు అనుకూలంగా సాగాయి. ఏడాదిలో సగం కరోనాకే బలి. డిసెంబర్ నుంచి సినిమాలకు అను కూలంగా పరిస్థితులు మారుతున్నట్లు కనిపించింది. అఖండ, పుష్ప వంటి సంచలన విజయాలతో 2021 ఘనంగా ముగిసింది.



కానీ క్యాలెండర్ తిరిగేసరికి పరిస్థితి మారింది. 2022 జనవరి నెల మొదలుకాగానే ఒమీక్రాన్ వేరియంట్ భయం మొదలైంది. దాంతో జనవరి 7న రావాల్సిన రాజమౌళి ఆర్ఆర్ఆర్, ప్రభాస్ రాధేశ్యామ్, పవన్‌కళ్యాణ్ భీమ్లా నాయక్ వాయిదా పడ్డాయి. పెద్ద సినిమాలు తప్పుకోవడంతో సంక్రాంతి బరిలోకి మూడు చిన్న సినిమాలు, దాంతోపాటు ఒక పెద్ద స్టార్ మూవీ వచ్చాయి. కానీ కళ మాత్రం కనిపించలేదు.

2021తో పోల్చితే 2022 జనవరి ఘోరమైన పరిస్థితిని చూసింది. గతేడాది సంక్రాంతికి రవితేజ నటించిన క్రాక్ దుమ్ము దులిపింది. కలెక్షన్లతో హోరెత్తించింది. కానీ, ఈ ఏడాది అలాంటి సినిమా రాలేదు. విడుదలైన వాటికి ఆదరణ దక్కలేదు.

2021 జనవరి చిన్న చిత్రాల విడుదలతో ప్రారంభం అయింది. మొదటిరోజే ఇందువదన, ఆశ ఎన్‌కౌంటర్ అనే రెండు చిన్న చిత్రాలు థియేటర్ల ముందుకు వచ్చాయి. ఇవి విడుదలైన సంగతి కూడా ఎవరికీ తెలియదు. ఇక వాటి ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పాలా? ఇందువదనలో వరుణ్‌సందేశ్ హీరో కావడం విశేషం.

ఇక రెండో వీకెండ్ *అతిథి దేవోభవ, 1945, వేయి శుభములు కలుగు నీకు* వంటి చిత్రాలు విడుదల అయ్యాయి. *అతిథి దేవోభవ*లో హీరోగా ఆది సాయి కుమార్ నటించాడు. ఈ సినిమాలోని 'బాగుంటుంది నీ నవ్వు...' అనే పాట బాగా వైరల్ అయింది. అయినా కూడా జనం ఈ సినిమా చూసేందుకు థియేటర్ వైపు అడుగులు వెయ్యలేదు. ఆది సాయికుమార్ ఖాతాలో మరి ఫ్లాప్. గతేడాది *శశి* అనే సినిమాతో అపజయాన్ని మూటగట్టుకున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలోనే *అతిథి దేవోభవ*తో ఫ్లాప్‌ని అందుకున్నాడు.

రానా హీరోగా నటించిన *1945* అనే ఒక అనువాద చిత్రం గురించి ఎవరూ పట్టించుకోలేదు. తన సినిమా విడుదల అవుతోంది అని రానా కూడా ట్వీట్ చెయ్యలేదు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చెయ్యకుండానే రానా తప్పుకున్నాడు. మేకర్స్‌కి, రానాకి అభిప్రాయబేధాలు ఏర్పడ్డాయి. దాంతో, రానా ఆ సినిమాని అస్సలు పట్టించుకోలేదు. హీరోనే వదిలేస్తే జనం పట్టించుకుంటారా? ఊహించినట్లుగానే సున్నా కలెక్షన్లు సాధించింది. శివాజీరాజా కొడుకు విజయ్ రాజా హీరోగా నటించిన *వేయి శుభములు కలుగు నీకు* అతనికి శుభం ఇవ్వలేదు. జనానికి ఈ సినిమా గురించి అసలు తెలియదు.

ప్రతి ఏడాది సంక్రాంతికి ఒక భారీ విజయం ఉంటుంది. 2021లో కష్టకాలంలో కూడా *క్రాక్* బాగా ఆడింది. అదే ఆశతో నాగార్జున, దిల్‌రాజు తమ సినిమాలను బరిలోకి దింపారు. కానీ వారి ఆశలు నిజం కాలేదు.

సంక్రాంతి కానుకగా *బంగార్రాజు, సూపర్ మచ్చి, రౌడీ బాయ్స్, హీరో* సినిమాలొచ్చాయి. ఇందులో చెప్పుకోదగ్గ చిత్రం *బంగార్రాజు*. నాగార్జున, నాగచైతన్య కలిసి నటించడం, *సోగ్గాడే చిన్నినాయన* అనే సినేమాకిది సీక్వెల్ కావడం, బరిలో పెద్ద సినిమాలు లేకపోవడం వంటి ఎన్నో అనుకూలతల మధ్య విడుదలైంది *బంగార్రాజు*. పైగా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 'టికెట్ సమస్య' ఈ సినిమాకి రాలేదు. దాంతో,



సహజంగానే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతి సీజన్‌ని బాగా ఉపయోగించుకొంది. ఆంధ్రప్రదేశ్‌లో సూపర్ డూపర్ హిట్ అయింది.

ఐతే, *బంగార్రాజు* తెలంగాణాలో ఎందుకో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. అక్కడ మోస్తరుగా ఆడింది. అమెరికాలో అయితే పూర్తిగా పరాజయం పాలైంది. దాంతో, *బంగార్రాజు* ఒక సాధారణ విజయంగానే మిగిలిపోయింది. *క్రాక్*లాగ పెద్ద హిట్ కాలేదు. సంక్రాంతికి ఒక బిగ్ హిట్ కొట్టే అన్ని అవకాశాలున్నా... *బంగార్రాజు* వాటిని చేజిక్కించుకోలేకపోయాడు.

సంక్రాంతి బరిలో *బంగార్రాజు*తో పాటు విడుదలైన వాటిలో *రౌడీ బాయ్స్*కి కూడా చెప్పుకోదగ్గ కలెక్షన్లు వచ్చాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు సోదరుడు శిరీష్ కొడుకు ఆశిష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ముద్దుసీన్లు, యువతకి కావాల్సిన సన్నివేశాలు, దేవిశ్రీప్రసాద్ పాటల కారణంగా ఈ సినిమా కొంత కలెక్షన్‌ని రాబట్టింది. అయినా కూడా దీన్ని యావరేజ్ చిత్రంగా కూడా చెప్పలేం. వాళ్లు ఊహించిన దానికన్నా ఎక్కువ డబ్బులు వచ్చాయి. అంతే.

*హీరో* అనే సినిమాతో జయదేవ్ గల్లా కుమారుడు అశోక్ గల్లా పరిచయం అయ్యాడు. సినిమా కలెక్షన్ల సంగతి ఎలా ఉన్నా... మరికొన్ని



సినిమాలు చేసే అవకాశం ఉంది అనిపించుకున్నాడు అశోక్ గల్లా. చిరంజీవి అల్లుడు కళ్యాణ్‌దేవ్ నటించిన *సూపర్ మచ్చి*ని ఎవరూ పట్టించుకోలేదు. హీరో కూడా తన వ్యక్తిగత సమస్యల వల్ల ప్రమోషన్ చెయ్యలేదు. చిరంజీవి కుటుంబం కూడా వదిలేసింది. దాంతో, ఈ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. సంక్రాంతి పెద్దగా ఊపు తీసుకురాలేదు. అలాగే, ఆ తర్వాత విడుదలైన చిన్న సినిమాల పరిస్థితి అంతే. *ఉనికి*, *వధు కట్నం* అనే చిన్న చిత్రాల ఫలితం గురించి మాట్లాడిల్సిన అవసరమే లేదు. అయితే, కీర్తిసురేష్ నటించిన సినిమాని కూడా జనం పట్టించుకోవడం ఆశ్చర్యం. ఆమె నటించిన *గుడ్‌లక్ సఖి* జనవరి 28న విడుదలైంది. కీర్తి సురేష్‌కి క్రేజుంది. ఆమెకి జాతీయ అవార్డు వచ్చింది. పైగా, నగేష్ కుకునూర్ అనే ప్రముఖ దర్శకుడు తీసిన తొలి తెలుగు చిత్రం. గతంలో ఆయన హైదరాబాద్ బ్లూస్, ఇక్బాల్ వంటి చిత్రాలు తీశారు. కానీ, జనం మాత్రం ఈ సినిమావైపు చూపు వెయ్యలేదు. ఇటీవల జీరో కలెక్షన్లు పొందిన ప్రముఖ చిత్రాల్లో ఇదొకటి.



అలా 2022 జనవరి ముగిసింది. ఆదిలోనే హంసపాదు అన్నట్లు... ఆరంభం ఘోరంగా సాగింది. మరి మిగతా ఏడాది అంతా ఎలా సాగుతుందో చూడాలి. ఫిబ్రవరిలో *ఖిలాడి*,*డీజే టుల్లు*, *ఆడవాళ్లు మీకు జోహార్లు* వంటి సినిమాలున్నాయి. కానీ మార్చి నుంచి పెద్ద సినిమాల రాక మొదలవుతుంది. అంటే, మళ్లీ అప్పుడు బాక్సాఫీస్ కళకళలాడుతుంది అని చెప్పొచ్చు.

*రాధే శ్యామ్* (మార్చి 11), *ఆర్ఆర్ఆర్* (మార్చి 25), *భీమ్లానాయక్*, *ఆచార్య*, *ఎఫ్ 3*, *సర్కారు వారి పాట* పెద్ద సినిమాలు వేసవికి రానున్నాయి.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner · facebook for business · Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**






# అల్లు అర్జున్...
## మరో పాన్ ఇండియా హీరో!

***బహుశా అల్లు అర్జున్ కూడా కలలో ఊహించి ఉండడు. కానీ, ఎవరూ ఊహించనిది జరగడమే సినిమా పరిశ్రమలోని మేజిక్. ప్రతి శుక్రవారం ఒక కొత్త సూపర్ స్టార్ పుట్టుకొస్తాడని చిత్రసీమ సామెత. అలా, ఒక కొత్త పాన్ ఇండియా స్టార్ పుట్టుకొచ్చారు తెలుగు నుంచి. అతనే అల్లు అర్జున్. బాహుబలి చిత్రం సృష్టించిన కొత్త చరిత్ర తర్వాత బాగా ప్రజాదరణ పొందిన పదాలు... పాన్ ఇండియా మూవీ, పాన్ ఇండియా స్టార్.***

కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా దేశ మంతా ప్రజాదరణ పొందిన స్టార్‌ని పాన్ ఇండియా స్టార్ అని అంటారు. మన తెలుగు నుంచి అలా ఎదిగిన మొదటి నటుడు ప్రభాస్. బాహుబలి, సాహో చిత్రాలతో ప్రభాస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్ కూడా ఆ కోవలోకి వచ్చినట్లే.

డిసెంబర్ 17, 2021న విడుదలైన పుష్ప రెండు వారాలు తెలుగునాట బాగా ఆడింది. ఆ తర్వాత దాని వసూళ్లు తగ్గిపోయాయి. కానీ తమిళనాట 50 రోజులు ఆడింది. హిందీలో 50 రోజుల తర్వాత కూడా ఆడు తోంది. మూడువారాలకే ఈ సినిమా ఓటిటి వేదికల పైకి వచ్చింది. అమెజాన్‌లో లభ్యం అవుతున్నా కూడా హిందీ మార్కెట్‌లో సినిమాని ఇంకా థియేటర్‌లలో చూస్తున్నారు అంటే... ఈ సినిమా హిందీవాళ్లకు ఎంతగా నచ్చిందో అర్థం చేసుకోవచ్చు. హిందీ వెర్షన్ అక్షరాలా 100 కోట్ల రూపాయల వసూళ్లు పొందింది.

ఒక విధంగా చెప్పాలంటే హిందీ మార్కెట్‌లో ఈ సినిమా ఒక మేనియా క్రియేట్ చేసింది. బాలీవుడ్ తారల నుంచి క్రికెటర్ల వరకు అందరూ 'తగ్గేదే లే' అంటూ వీడియోలు చెయ్యడం, 'శ్రీవల్లి...' పాటలో అల్లు అర్జున్ నడిచిన తీరుని అనుకరిస్తూ డ్యాన్సులు చెయ్యడం చూస్తూంటే.. ఈ సినిమా జన బాహుళ్యం లోకి ఎలా చొచ్చుకుపోయిందో అర్థం అవుతుంది.

ఒక సినిమా విజయంతోపాటు ఆ కథా నాయకుడికి కూడా క్రేజ్ పెరుగుతుంది. ఈ విషయంలో పూర్తి క్రెడిట్ అల్లు అర్జున్‌కివ్వాలి. పుష్ప రాజ్‌గా అతని నటన అద్భుతం. ఇక, తన పాపులా రిటీని కూడా అతను ఒక క్రమపద్ధతిలో పెంచు కున్నాడు. అంతకుముందు అల వైకుంఠపురంలో... సినిమాని కూడా అలాగే విజయవంతం చేశాడు. అల వైకుంఠపురంలో... హిందీలోకి డబ్ కాలేదు. కానీ ఇది నెట్ ఫ్లిక్స్‌లో విడుదలైనప్పుడు హిందీ ప్రేక్షకులు



ఎక్కువగా చూశారు. సోషల్ మీడియాలో హల్చల్ చేశారు.

చాలాకాలంగా అల్లు అర్జున్ నటించిన తెలుగు చిత్రాలు హిందీలోకి డబ్ అయి యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్‌ని పొందుతూ వస్తున్నాయి. ఈ కరోనా కాలంలో హిందీ జనం ఇంకా ఎక్కువగా తెలుగు చిత్రాలను చూడడం అలవాటు చేసుకున్నారు. హిందీ పెద్ద హీరోల సినిమాలు విడుదల కాకపోవడంతో దక్షిణాది చిత్రాలపై చూపు పడింది. సరిగ్గా ఈ టైంలోనే పుష్ప విడుదల కావడం, అల్లు అర్జున్‌కి ఉన్న యూట్యూబ్ ప్రేక్షకులు థియేటర్లలోకి రావడంతో ఒక సంచలనం నమోదైంది.

నిజానికి, రిలీజ్‌కి ముందు పుష్ప హిందీ వెర్షన్‌కి చాలా సమస్యలు ఎదురయ్యాయి. హిందీ హక్కులను తీసుకున్న గోల్డ్ మైన్స్ కంపెనీ అధినేత మనీష్ షా థియేటర్లలో విడుదల చేసేందుకు అంతగా ఆసక్తి చూపలేదు. కానీ అల్లు అర్జున్ పట్టుబట్టడంతో విడుదల చేశారు. కానీ సినిమాకి సంబంధించిన పనులు చివరివరకు సాగడంతో అల్లు అర్జున్ హిందీలో ప్రమోట్ కూడా చెయ్యలేదు. అయినా... మౌత్ టాక్‌తో సినిమా ఇన్ని రోజులుగా ఆడుతోంది.



ఇప్పుడు అల్లు అర్జున్‌కి హిందీలో నిజమైన మార్కెట్ ఏర్పడింది.


అల్లు అర్జున్‌కు ప్రస్తుతం ఉన్న క్రేజ్‌ని చూసి అల వైకుంఠపురంలో సినిమాని కూడా జనవరి 26న థియేటర్లలో విడుదల చేసేందుకు ప్రయత్నించారు గోల్డ్ మైన్స్ కంపెనీ అధినేత మనీష్. ఐతే, ఈ సినిమాని ఇంతకుముందే బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ హీరోగా రీమేక్ చేస్తున్నారు. కార్తీక్ ఆర్యన్ పేచీపెట్టడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. ఈ సంఘటన చెపుతోంది మన తెలుగు సినిమాలు బాలీవుడ్‌కి ఎలా సవాళ్లు విసురుతున్నాయో అనేది. అలాగే, అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఈ స్థాయికి వెళ్లింది అనేది కూడా తెలుస్తోంది.

అల్లు అర్జున్ ఇప్పుడు మెగా క్యాంప్ నుంచి బయటికి వచ్చి తనకంటూ సొంతంగా ఒక ఇమేజ్ తెచ్చుకున్నారు. అలాగే, దేశమంతా పేరు వచ్చింది. ప్రస్తుతానికి, మన తెలుగు చిత్రసీమ నుంచి ప్రభాస్, అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్లు. రేపు ఆర్ఆర్ఆర్ విడుదలై సంచలన విజయం సాధిస్తే ఎన్టీఆర్, రామ్ చరణ్ కూడా వీరి జాబితాలో చేరుతారు.



# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**